వాయిస్ ఆఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం – మననేత్రం
Follow
పేజీలు 10
మంగళవారం, ఫిబ్రవరి 3, 2026
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## బలూచిస్తాన్‌లో 92 మంది మిలిటెంట్లు హతం: పాకిస్థాన్ మిలిటరీ

న్యూఢిల్లీ: బలూచిస్తాన్‌లో దాడులకు పాల్పడుతున్న మిలిటెంట్లను పాకిస్థాన్ మిలిటరీ ఏరివేస్తున్నది. ఈ నేపథ్యంలో భాగంగా చేపట్టిన ఆపరేషన్‌లో 92 మంది బలూచిస్తానీ మిలిటెంట్లను హతమార్చినట్లు పాకిస్థాన్ మిలిటరీ పేర్కొన్నది. ఈ ఆపరేషన్‌లో 15 మంది సెక్యూర్టీ సిబ్బంది, 18 మంది సాధారణ పౌరులు కూడా ప్రాణాలు కోల్పోయినట్లు మిలిటరీ వెల్లడించింది. దాడులకు తామే పాల్పడుతున్న గతంలో బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ ప్రకటించుకున్నది. డజన్ల సంఖ్యలో సైనికుల్ని చంపినట్లు ఆ సంస్థ ప్రకటించింది. అయితే బలూచిస్తాన్‌లో రెబల్స్, మిలిటరీ మధ్య తీవ్ర స్థాయిలో ఫైరింగ్ జరుగుతున్నది. బలూచిస్తాన్ ప్రావిన్సు రాజధాని క్వెట్టాతో పాటు సమీప నగరాల్లో జరుగుతున్న దాడులకు మిలిటెంట్లే కారణమని పాకిస్థాన్ మిలిటరీ ఆరోపించింది. బలోచిస్తాన్ బోర్డర్ సమీపంలో క్లియరెన్స్ ఆపరేషన్ చేపట్టామని, విజయవంతంగా రెబల్స్ ప్రణాళికలను దెబ్బతీసినట్లు పాక్ మిలిటరీ పేర్కొన్నది. క్వెట్టాలో కీలకమైన బిల్డింగ్‌లు, రోడ్లను సీజ్ చేశారు. మొబైల్ ఫోన్ సర్వీసులను నిలిపివేశారు.

# చట్టానికి ఎవరూ అతీతులు కాదు : సీఎం రేవంత్

- తప్పిదాలపై విచారణ తప్పదన్న ముఖ్యమంత్రి స్పష్టత
- జాతిపిత అనే బిరుదులపై విమర్శలు
- ఉద్యమ త్యాగాలు నేటి రాజకీయ సంపదలపై పోలిక
- దేశవ్యాప్తంగా విచారణ ఎదుర్కొన్న నేతల ఉదాహరణలు
- రావి నారాయణరెడ్డి సేవలకు సీఎం నివాళి
- ప్రజాస్వామ్య విలువల పరిరక్షణపై పిలుపు



హైదరాబాద్: ప్రజాస్వామ్య వ్యవస్థలో తప్పు చేసిన వ్యక్తి ఎంతటి ప్రాభవం కలవాడైనా చట్టపరమైన విచారణను ఎదుర్కోవాల్సిందేనని ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. చట్టం ముందు అందరూ సమానులేనని, ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే చర్యలకు ఎలాంటి మినహాయింపులు ఉండవని ఆయన పేర్కొన్నారు. బంజారాహిల్స్‌లోని రావి నారాయణరెడ్డి ఆడిటోరియంలో తెలంగాణ అమరవీరుల స్మారక ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన రావి నారాయణరెడ్డి జాతీయ పురస్కార ప్రదానోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఎం, 2025 సంవత్సరానికి గాను ఈ పురస్కారానికి ఎంపికైన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డికి అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్‌రెడ్డి, ఇటీవలి కాలంలో కొందరు తమకు తామే 'జాతిపిత' అనే బిరుదులు వేసుకుంటూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఒక కేసులో విచారణకు నోటీసులు ఇచ్చినంత మాత్రాన అది తెలంగాణ ఆత్మగౌరవంపై దాడి చేసినట్లు చిత్రీకరించడం సరికాదన్నారు. ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలపై విచారణ జరగడం సహజమైన ప్రక్రియేనని, వయసు లేదా హోదా పేరుతో దాన్ని తప్పించుకోవడం కుదరదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ కాలంలో నిజమైన త్యాగాలు చేసిన నేతలు ఆస్తులు, పదవుల కోసం పోరాడలేదని సీఎం గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో రావి నారాయణరెడ్డి వంటి నాయకులు తమ భూములు, సంపదలను పేదల కోసం

(మిగతా 2వ పేజీలో)

# ప్రజలే నిజం తెలుసుకుంటున్నారు : కేటీఆర్

- సిట్ నోటీసులపై రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ కదలిక
- పాలన వైఫల్యాలే నిరసనలకు కారణం
- భద్రత, వనరుల దోపిడీపై తీవ్ర ఆరోపణలు
- ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అబద్ధాల పరంపర
- కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలపై ప్రశ్నల వర్షం
- మున్సిపల్ ఎన్నికలపై బీఆర్ఎస్ వ్యూహం



హైదరాబాద్: కేసీఆర్‌కు జారీ చేసిన సిట్ నోటీసులను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు ఏకతాటిపైకి రావడం ఉద్యమ కాలాన్ని గుర్తు చేస్తోందని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. గ్రామాలు, పట్టణాలు తేడా లేకుండా కార్యకర్తలు స్పందించడం పార్టీ బలానికి నిదర్శనమని పేర్కొంటూ క్యాడర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్‌లో మీడియాతో అనౌపచారికంగా మాట్లాడిన కేటీఆర్ రాష్ట్రంలో పాలనా వైఫల్యాలు రోజురోజుకీ బయటపడుతున్నాయని విమర్శించారు. మేడారం మహాజాతర ఏర్పాట్లలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, లక్షలాది భక్తుల సౌకర్యాలను పట్టించుకోలేదని ఆరోపించారు. దావోస్ ఒప్పందాల పేరుతో ప్రకటించిన పెట్టుబడులపై ప్రభుత్వం ఇప్పటికైనా శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మాటలకే పరిమితమైన ప్రచారాలు కాకుండా వాస్తవాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. కేసీఆర్ నివాస ప్రాంతానికి భద్రత పేరుతో వందల సంఖ్యలో పోలీసులు మోహరించడం పాలకుల భయాన్ని చూపుతోందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. మరోవైపు హైదరాబాద్‌లో పగటి వేళలలోనే నేరాలు జరుగుతున్నాయని, ప్రజల భద్రత ప్రశ్నార్థకంగా మారిందన్నారు. సహజ వనరుల దోపిడీ నిర్బంధం లేకుండా సాగుతోందని, నల్లమలసాగర్ అంశంలో తెలంగాణ ప్రయోజనాలు తాకట్టుపడుతున్నాయని ఆరోపించారు. సింగరేణి బొగ్గు వ్యవహారంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టత ఇవ్వకపోవడాన్ని ఆయన ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మొదటినుంచి

(మిగతా 2వ పేజీలో)



## తెలంగాణను సంక్షోభం నుంచి గట్టెక్కిస్తూ పరుగులు పెట్టిస్తున్నాం: పొంగులేటి

- ఒక్కో ఇటుక పేర్చుకుంటూ ముందుకు సాగుతున్నామన్న మంత్రి
- ప్రభుత్వం నిర్ణయాలు ప్రజల జీవితాల్లో మార్పునకు నాంది పలుకుతున్నాయన్న మంత్రి
- సంస్కరణలు తెలంగాణను ఆదర్శంగా నిలుపుతున్నాయన్న మంత్రి

## భారత్‌కు శుభవార్త చెప్పిన ట్రంప్... టారిఫ్ లు తగ్గింపు

- ప్రధాని మోదీతో ట్రంప్ ఫోన్ కాల్
- అనంతరం ట్రూత్ సోషల్ లో పోస్టు
- టారిఫ్ లు 25 % నుంచి 18 శాతానికి తగ్గింపు



## మున్సిపల్ ఎన్నికల తర్వాత 'ఇంటి పన్ను' బాదుడు: బండి సంజయ్

- ఎన్నికలు ముగియగానే పన్నులు పెంచేందుకు కాంగ్రెస్ స్కెచ్.
- గ్యారంటీలు అమలు చేయని పార్టీకి ఓటెందుకు? అని ప్రశ్న
- కరీంనగర్ కార్పొరేషన్‌కు రెండేళ్లుగా రాష్ట్ర నిధులు శూన్యం.
- బీఆర్ఎస్‌కు ఓటేస్తే డ్రైనేజీలో వేసినట్టేనని ఎద్దేవా.





## దేశాభివృద్ధి బాధ్యత సమాజానిదే : ఆరెస్సెస్ చీఫ్

- గుణాత్మక మార్పు లేకుంటే భవిష్యత్తుకు ముప్పు
- వందేళ్ల సంఘ్ యాత్రలో ఆశయాల వివరణ
- వ్యక్తి నిర్మాణమే ఉత్తమ దేశ నిర్మాణానికి మూలం
- ఆర్ఎస్ఎస్‌పై అపోహలకు స్పష్టీకరణ
- హిందూ సమాజంలో చైతన్య అవసరం

హైదరాబాద్: దేశాన్ని ముందుకు నడిపించే బాధ్యత ప్రభుత్వాలదో, రాజకీయ పార్టీలదో, కొందరు ప్రముఖులదో మాత్రమే అన్న భావన సమాజంలో విస్తృతంగా ఉందని, అయితే అది సరైన దృక్పథం కాదని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సర్‌సంఘ్ చాలక్ డా. మోహన్ భాగవత్ వ్యాఖ్యానించారు. సమాజమే తనను తాను మార్చుకుంటేనే దేశం నిజమైన అర్థంలో అభివృద్ధి సాధిస్తుందని చెప్పారు. ఈ మార్పుకు రాజకీయ వ్యవస్థలు, నాయకులు సహాయక పాత్ర మాత్రమే పోషిస్తారని, సమాజమే తనకు తానే మార్గదర్శకుడని స్పష్టం చేశారు. సమాజంలో ఐక్యత, విలువల పరమైన మార్పు చోటు చేసుకోకపోతే దేశ భవిష్యత్తే ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. ఆరెస్సెస్ శత జయంతి వేడుకల ం

(మిగతా 2వ పేజీలో)

# లోక్‌సభలో ఉద్రిక్తత.. రాహుల్ వ్యాఖ్యలపై కేంద్రం ఆగ్రహం

- లద్దాఖ్, డోక్లాం అంశాలతో సభలో కలకలం
- ఆర్మీ మాజీ చీఫ్ పుస్తకంలోని వ్యాఖ్యల ప్రస్తావన
- రాహుల్ మాటలను ఖండించిన షా, రాజ్‌నాథ్
- ప్రచురితం కాని పుస్తకంపై చర్చ ఎలా?
- నియమావళి చదివి వినిపించిన స్పీకర్
- వాగ్వాదంతో వాయిదా పడిన లోక్‌సభ





న్యూఢిల్లీ: లద్దాఖ్, డోక్లాం ప్రాంతాల్లో నెలకొన్న ప్రతిష్టంభనపై కాంగ్రెస్ నేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ లోక్‌సభలో లేవనెత్తిన ప్రశ్నలు తీవ్ర గందరగోళానికి దారితీశాయి. చైనా సైన్యం భారత భూభాగంలోకి చొరబడుతున్న అంశాన్ని ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ మనోజ్ ముకుంద్ నరవణే తన పుస్తకంలో ప్రస్తావించారని ఓ మ్యాగజైన్‌లో వచ్చిన కథనాలను రాహుల్ సభలో ఉదహరించారు. ఈ వ్యాఖ్యలతో సభలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య ఉద్రిక్త వాతావరణం

(మిగతా 2వ పేజీలో)



## సీఎం వ్యాఖ్యల్లో మరోసారి బయటపడిన కేసీఆర్‌పై ద్వేషం: హరీశ్

- హేట్ స్పీచ్‌పై హితబోధకు వెంటనే విరుద్ధ వ్యాఖ్యలు
- 'ఎక్స్' వేదికగా సీఎం ప్రసంగాలపై విమర్శ
- హార్వర్డ్ చదువు మాటతీరును మార్చలేదన్న ఆరోపణ
- తెలంగాణ ఉద్యమంపై అవగాహన లేనివారంటూ ధ్వజమెత్తడం
- ప్రజాస్వామ్యంపై మాట్లాడే అర్హత ప్రశ్న
- ఫోన్ ట్యాపింగ్‌పై పోలీసుల వ్యాఖ్యలకూ అభ్యంతరం

హైదరాబాద్: హేట్ స్పీచ్ అంశంపై జస్టిస్ సుదర్శన్‌రెడ్డి సూచనలు చేసిన కొన్ని నిమిషాలకే అదే వేదికపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు, ఆయనకు కేసీఆర్‌పై ఉన్న వ్యక్తిగత ద్వేషాన్ని మరోసారి బహిర్గతం చేశాయని భారాస శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు ఆరోపించారు. ఈ విషయమై సోమవారం 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ సీఎం మాటతీరుపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. హేట్ స్పీచ్ అర్థం తెలుసుకోవడానికి గ్రంథాలు అవసరం లేదని, సీఎం ప్రసంగాలే సరిపోతాయని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. అమెరికా వెళ్లి హార్వర్డ్‌లో విద్యాభ్యాసం చేసినా రేవంత్‌రెడ్డి రాజకీయ సంభాషణల్లో ఎలాంటి మార్పు కనిపించలేదని విమర్శించారు. దేశానికి మహాత్మా గాంధీ జాతిపిత అయినట్లే, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ కూడా రాష్ట్రానికి జాతిపితనేనని స్పష్టం చేశారు. నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలు స్వరాష్ట్ర సాధన కోసం పోరాడుతున్న సమయంలో

(మిగతా 2వ పేజీలో)

# భారత్ కు శుభవార్త చెప్పిన ట్రంప్.. టారిఫ్‌లు తగ్గింపు

**ప్రధాని మోదీతో ట్రంప్ ఫోన్ కాల్**

**అనంతరం ట్రూత్ సోషల్ లో పోస్టు**

**టారిఫ్‌లు 25 % నుంచి 18 శాతానికి తగ్గింపు**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ పై టారిఫ్ ల విషయంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. భారత్ పై ఇంతకుముందు విధించిన ప్రతీకార టారిఫ్ లను 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గిస్తున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు తన సొంత సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్ లో పోస్టు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీతో ఫోన్ కాల్ ద్వారా మాట్లాడిన అనంతరం ఈ ప్రకటన వెలువడడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇంతకీ ట్రంప్ తన ప్రకటనలో ఏమని పేర్కొన్నారంటే... "ఈ ఉదయం (అమెరికా కాలమానం ప్రకారం) భారత ప్రధాని నరేంద్ర మోదీతో మాట్లాడడాన్ని గౌరవంగా భావిస్తున్నాను. మోదీ నా గొప్ప స్నేహితుల్లో ఒకరు. ఆయన భారత్ లో అత్యంత శక్తిమంతమైన నేత. మేం ఇవాళ ఫోన్ కాల్ లో చాలా విషయాలు మాట్లాడుకున్నాం. వాణిజ్యం, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగింపు తదితర అంశాలు చర్చకు వచ్చాయి. రష్యా నుంచి చమురు కొనుగోలు నిలిపివేసేందుకు మోదీ అంగీకరించారు. అమెరికా నుంచి, దాంతో పాటే వెనెజువెలా నుంచి అత్యధికంగా చమురు కొనుగోలు చేసేందుకు ఆసక్తి కనబరిచారు. ఈ నిర్ణయం ఉక్రెయిన్ సంక్షోభానికి ముగింపు పలుకుతుందని ఆశిస్తున్నాను. ప్రతి వారం వేలమంది చనిపోతున్న ఆ యుద్ధానికి ఈ నిర్ణయం చరమగీతం పాడుతుందని అనుకుంటున్నాను. మోదీతో స్నేహం, గౌరవం ఇవన్నీ కాకుండా... ఆయన విజ్ఞప్తి మేరకు అమెరికా-భారత్ మధ్య వాణిజ్య ఒప్పందానికి ఆమోదం తెలిపాం. ఇది తక్షణమే అమల్లోకి వస్తుంది. ఇప్పటివరకు అమల్లో ఉన్న 25 శాతం టారిఫ్ లు 18 శాతానికి తగ్గుతాయి. అదే సమయంలో భారత్ వైపు నుంచి కూడా టారిఫ్ లు తగ్గుతాయనుకుంటున్నాను. దాంతోపాటే, పూర్తి పన్ను రహిత వాణిజ్యానికి ద్వారాలు తెరుచుకుంటాయని ఆశిస్తున్నాను. అమెరికా తయారీ వస్తువుల కొనుగోలు పట్ల కట్టుబడి ఉంటామని ప్రధాని మోదీ మాటిచ్చారు. ఈ వాణిజ్యం దాదాపు 500 బిలియన్ డాలర్ల వరకు ఉండొచ్చు. ఇందులో ఇంధనం, టెక్నాలజీ, వ్యవసాయం, బొగ్గు తదితర ఉత్పత్తులు ఉన్నాయి. భారత్ తో అమెరికా అద్భుతమైన సంబంధాలు మరింత దృఢంగా ముందుకు వెళతాయి. నేను, ప్రధాని మోదీ ఈ ఒప్పందానికి ఓ రూపం కల్పించాం... ఇంతకుమించి ఎక్కువగా చెప్పలేం" అంటూ ట్రంప్ తన పోస్టులో పేర్కొన్నారు.

# దేశాభివృద్ధి బాధ్యత సమాజానిదే : ఆరెస్సెస్ చీఫ్



సందర్భంగా 'వందేళ్ల సంఘ్ యాత్ర కొత్త ఆశయాలు' అనే అంశంపై హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో వివిధ రంగాలకు చెందిన సుమారు వెయ్యి మంది మేధావులు, సినీరంగ ప్రముఖులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. వ్యక్తులు తమ స్వీయ శక్తిని గుర్తించి స్వయంగా ఎదగాలన్న భావనను పెంపొందించడమే సంఘ్ లక్ష్యమని తెలిపారు. వ్యక్తి నుంచి వ్యవస్థ దాకా సమగ్ర అభివృద్ధి సాధించేందుకు సమాజంలో ఐదు కీలక మార్పులు అవసరమని మోహన్ భాగవత్ వివరించారు. కుటుంబ ప్రబోధం (భోజనం, భాష, భూష, భవనం, భ్రమణం వంటి అంశాలు), పర్యావరణ పరిరక్షణ, సామాజిక సామరస్యత, స్వదేశీ భావన, పౌర విధుల నిర్వహణ ఇవే ఆ ఐదు మార్పులని చెప్పారు. ఈ మార్గంలో ప్రయాణిస్తేనే దేశం నిలకడగా ముందుకు సాగుతుందని అభిప్రాయపడ్డారు. ఆర్‌ఎస్‌ఎస్ గురించి ఉపరితలంగా తెలుసుకునేవారు తరచూ అపోహలకు లోనవుతారని మోహన్ భాగవత్ అన్నారు. సంఘ్ కార్యకలాపాలను నిజంగా అర్థం చేసుకోవాలంటే సంస్థలో భాగమై అనుభవం పొందాల్సిందేనని చెప్పారు. ఉత్తమ దేశ నిర్మాణం లక్ష్యంగా వ్యక్తి నిర్మాణం చేయడమే సంఘ్ ప్రధాన సిద్ధాంతమని, దాని తప్ప ఇతర ఆశయాలు లేవని స్పష్టం చేశారు. స్వయంసేవకులు అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నప్పటికీ ఆర్‌ఎస్‌ఎస్ సేవా సంస్థ కాదని ఆయన వివరించారు. క్రమశిక్షణతో పథ్ సంచాలన్ నిర్వహించినా అది పారామిలిటరీ సంస్థ కాదని, లాఠీ శిక్షణ ఇచ్చినా అది అఖాడా కాదని చెప్పారు. గీతాలాపన, బ్యాండ్ ఉన్నప్పటికీ అది సంగీత సంస్థ కాదన్నారు. ఈ బాహ్య లక్షణాల ఆధారంగా సంఘ్‌ను అంచనా వేయడం తప్పుడు దృక్పథమని వ్యాఖ్యానించారు. కళలు, రాజకీయాలు సహా అన్ని రంగాల్లోనూ స్వయంసేవకులు ఉన్నారని, వారు ఆయా రంగాల్లో స్వతంత్రంగా పనిచేస్తారని తెలిపారు. వారిని ఆర్‌ఎస్‌ఎస్ ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ నియంత్రించదన్నారు. ప్రస్తుతం హిందూ సమాజంలో గర్వంగా హిందువులమని చెప్పుకునేవాళ్ల నుంచి తమ మూలాలను మరిచిపోయినవాళ్ల వరకు విభిన్న స్థాయిల్లో ప్రజలు ఉన్నారని చెప్పారు. ఒకే సంస్కృతి మూలాల నుంచి వచ్చినవారిలో ఉమ్మడి చైతన్యాన్ని మేల్కొల్పాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్నవారి ప్రశ్నలకు ఆయన సమాధానాలు ఇచ్చారు.

## తెలంగాణను సంక్షోభం నుంచి గట్టెక్కిస్తూ పరుగులు పెట్టిస్తున్నాం: పొంగులేటి

**ఒక్కో ఇటుక పేర్చుకుంటూ ముందుకు సాగుతున్నామన్న మంత్రి**

**ప్రభుత్వం నిర్ణయాలు ప్రజల జీవితాల్లో మార్పునకు నాంది పలుకుతున్నాయన్న మంత్రి**

**సంస్కరణలు తెలంగాణను ఆదర్శంగా నిలుపుతున్నాయన్న మంత్రి**



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి గట్టెక్కిస్తూ అభివృద్ధి, సంక్షేమం దిశగా పరుగులు పెట్టిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఒక్కో ఇటుకను పేర్చుకుంటూ ముందుకు సాగుతున్నామని అన్నారు. సోమవారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో ఆధునికీకరించిన సమాచార పౌరసంబంధాల శాఖ వెబ్‌సైట్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయాలు ప్రజల జీవితాలలో స్పష్టమైన మార్పునకు నాంది పలుకుతోందని అన్నారు. వ్యవసాయం, విద్య, వైద్యం, గృహ నిర్మాణం, సన్నబియ్యం, రేషన్ కార్డులు, ఉపాధి కల్పన ఇలా అన్ని రంగాల్లో ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు తెలంగాణను ఆదర్శంగా నిలుపుతున్నాయని మంత్రి అన్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వాడుకుని ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు వేగవంతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సమాచార శాఖ అధికారులకు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు.

# సోషల్‌మీడియా కేసుల్లో హైకోర్టు ఆదేశాలే ఫైనల్: సుప్రీంకోర్టు

**సామాజిక మాధ్యమాల**

**పోస్టులపై కేసుల నమోదుకు కఠిన నియమాలు**

**తెలంగాణ ప్రభుత్వ ఎస్ఎల్‌పీని తిరస్కరించిన ధర్మాసనం**

**హైకోర్టు ఇచ్చిన ఎనిమిది మార్గదర్శకాలకు మద్దతు**

**ముందస్తు న్యాయసమీక్ష తప్పనిసరి అన్న స్పష్టం**

**డిఫమేషన్ కేసులపై ప్రత్యేక సూచనలు**

**పోలీసులు తప్పనిసరిగా పాటించాల్సిందేనని వ్యాఖ్య**



న్యూఢిల్లీ: ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు, అవినీతి ఆరోపణలతో కూడిన పోస్టులను సామాజిక మాధ్యమాల్లో పెట్టిన వారిపై కేసులు నమోదు చేసే విషయంలో గత ఏడాది సెప్టెంబర్ 10న తెలంగాణ హైకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా అమలు చేయాల్సిందేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఆ మార్గదర్శకాలను సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన ప్రత్యేక అనుమతి పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. జస్టిస్ జేబీ పర్దీవాలా, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రిపై సోషల్‌మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపిస్తూ తనపై పలు పోలీస్‌స్టేషన్లలో నమోదు చేసిన కేసులను రద్దు చేయాలని 'నల్లబాలు' పేరుతో ఖాతా నడుపుతున్న దుర్గం శశిధర్‌గౌడ్ హైకోర్టును ఆశ్రయించగా, న్యాయస్థానం అతడి వాదనను సమర్థించింది. ఈ తరహా వ్యవహారాల్లో కేసులు నమోదు చేయడానికి ముందు తప్పనిసరిగా న్యాయపరమైన సమీక్ష జరగాలని, అరెస్టుల విషయంలో అర్నేష్‌కుమార్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని హైకోర్టు ఆదేశించింది. అలాగే పరువు నష్టం కేసులు నాన్‌కాగ్నిజబుల్ నేరాల కిందకు వస్తాయని, అందువల్ల నేరుగా ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా ఫిర్యాదుదారుడు మేజిస్ట్రేట్‌ను ఆశ్రయించే విధంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. ఈ విధంగా మొత్తం ఎనిమిది మార్గదర్శకాలను హైకోర్టు రూపొందించింది. ఈ ఆదేశాలను సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన ఎస్ఎల్‌పీపై సీనియర్ న్యాయవాది సిద్దార్థ లూథ్రా వాదనలు వినిపించినప్పటికీ, ధర్మాసనం తదుపరి విచారణకు నిరాకరించింది. ఇలాంటి సందర్భాల్లో పోలీసులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచిస్తూ హైకోర్టు మార్గదర్శకాలు జారీ చేయడంలో తప్పేమీ లేదని జస్టిస్ పర్దీవాలా వ్యాఖ్యానించారు. హైకోర్టు ఉత్తర్వులను సవివరంగా పరిశీలించిన అనంతరం వాటిలో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. హైకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలు అమల్లో ఉన్నంతకాలం సంబంధిత అధికారులు వాటిని తప్పనిసరిగా అనుసరించాల్సిందేనని స్పష్టంగా పేర్కొంది.

## చట్టానికి ఎవరూ అతీతులు కాదు : సీఎం రేవంత్



త్యాగం చేశారని చెప్పారు. అయితే నేటి కాలంలో కొందరు ఉద్యమాల పేరుతో రాజకీయ, వ్యాపార సామ్రాజ్యాలు నిర్మించుకోవడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరూ దేవతలు కాదని, చట్టానికి లోబడి ఉండాల్సిందేనని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. జార్ఖండ్ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన శిబు సోరెన్ నుంచి దేశంలో ముఖ్యమంత్రులుగా పనిచేసిన జయలలిత, యడ్యూరప్ప, లాలూప్రసాద్ యాదవ్ వరకు అనేక మంది చట్టపరమైన విచారణలను ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. మధ్యయుగ రాజ్యాంగ పద్ధతులు కాదు, ఆధునిక ప్రజాస్వామ్య విలువలే దేశానికి మార్గదర్శకమన్నారు. రావి నారాయణరెడ్డి గురించి మాట్లాడుతూ, తొలి పార్లమెంటు ఎన్నికల్లో అపూర్వ మెజార్టీతో గెలిచి తెలంగాణ ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటిన గొప్ప నాయకుడిగా ఆయనను కొనియాడారు. రాచరిక పాలనకు వ్యతిరేకంగా పోరాడిన నారాయణరెడ్డి ప్రజలకు స్ఫూర్తిగా నిలిచారని, అరవై ఏళ్ల వయసులో రాజకీయాల నుంచి హుందాగా తప్పుకున్న ఆదర్శాన్ని నేటి నాయకులు గుర్తుంచుకోవాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం రావి నారాయణరెడ్డికి తగిన గౌరవం కల్పించే చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ, రావి నారాయణరెడ్డి రచించిన 'తెలంగాణ నగ్నసత్యం' గ్రంథంపై లోతైన పరిశోధన జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఆ పుస్తకంలో తెలంగాణ చరిత్రకు సంబంధించిన అనేక కీలక అంశాలు ఉన్నాయని, విశ్వవిద్యాలయాలు దీనిపై పరిశోధన చేపట్టాలని సూచించారు.

## ప్రజలే నిజం తెలుసుకుంటున్నారు : కేటీఆర్

అసత్య ప్రచారమే సాగుతోందని కేటీఆర్ అన్నారు. తొలుత వ్యాపారవేత్తలు, ఆ తర్వాత సినీ ప్రముఖులు అంటూ కథనాలు మారాయని, ఇప్పుడు ఏమీ లేదన్న స్థాయికి వచ్చారని విమర్శించారు. కేసీఆర్ ఎప్పుడూ ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడలేదని స్పష్టం చేశారని గుర్తు చేశారు. అభియోగాలు వేరని, తుది తీర్పు చెప్పేది కోర్టులేనని పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌పై కూడా కేటీఆర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధి హామీ, ఎరువుల సబ్సిడీ, ఆహార రాయితీలు తగ్గించడం పేదలు, రైతు కూలీలకు దెబ్బతీస్తుందన్నారు. హైదరాబాద్ దేశానికి వ్యాక్సిన్లు, బల్క్ డ్రగ్స్, ఫార్మా కేంద్రంగా ఉన్నప్పటికీ బయోఫార్మా రంగానికి ప్రకటించిన వేల కోట్లలో తెలంగాణకు రూపాయి కూడా కేటాయించలేదని విమర్శించారు. దిల్లీకి పదేపదే వెళ్లిన సీఎం రాష్ట్రానికి ఏమి సాధించారని ప్రశ్నించారు. హైస్పీడ్ రైల్ కారిడార్ విషయంలోనూ కేటీఆర్ స్పందిస్తూ, దేశ భౌగోళిక నిర్మాణంలో హైదరాబాద్ కీలక కేంద్రంలో ఉన్నప్పుడు కారిడార్ నగరాన్ని దాటక తప్పదని అన్నారు. ప్రత్యేకంగా ఇచ్చినట్లుగా ప్రచారం చేయడం హాస్యాస్పదమన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం స్థానికంగానే సాగుతుందని, భారీ ర్యాలీలు లేకుండా ప్రజల్లోకి వెళ్లి బీఆర్ఎస్ మంచి ఫలితాలు సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## మున్సిపల్ ఎన్నికల తర్వాత 'ఇంటి పన్ను' బాదుడు: బండి సంజయ్

**ఎన్నికలు ముగియగానే పన్నులు పెంచేందుకు కాంగ్రెస్ స్కెచ్.**

**గ్యారంటీలు అమలు చేయని పార్టీకి ఓటెందుకు? అని ప్రశ్న**

కరీంనగర్ : కరీంనగర్ కిసాన్ నగర్ ఎన్నికల ప్రచారంలో కేంద్రమంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు. తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలు ముగియగానే ఇంటి పన్నులు పెంచాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోందని ఆయన ఆరోపించారు. ఆరు గ్యారంటీలు అమలు చేయని కాంగ్రెస్‌కు, అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిన బీఆర్ఎస్‌కు ఓటు వేయొద్దని ప్రజలను కోరారు. కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధికి తాను కేంద్రం నుండి నిధులు తెస్తే, బీఆర్ఎస్ నేతలు సిగ్గులేకుండా కొబ్బరికాయలు కొట్టారని విమర్శించారు. బీజేపీకి మేయర్ పీఠం అప్పగిస్తే నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గంగుల కమలాకర్ కరీంనగర్ వదిలి వెళ్లాల్సిన సమయం ఆసన్నమైందని వ్యాఖ్యానించారు.

## లోక్‌సభలో ఉద్రిక్తత.. రాహుల్ వ్యాఖ్యలపై కేంద్రం ఆగ్రహం

నెలకొంది. రాహుల్ ప్రస్తావించిన అంశాలపై కేంద్ర ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందిస్తూ.. ఇంకా విడుదల కాకముందే ఉన్న పుస్తకంలోని విషయాలను సభలో ఎలా చర్చకు తీసుకువస్తారని ప్రశ్నించారు. ప్రచురితం కాని పుస్తకంలోని అంశాలను ఆధారంగా చేసుకుని దేశ భద్రతకు సంబంధించిన విషయాలపై వ్యాఖ్యలు చేయడం సరికాదని ఆయన వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా రాహుల్ గాంధీ వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టారు. లోక్‌సభ గౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం తగదని మండిపడ్డారు. ఈ అంశంపై అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకోవడంతో సభా వాతావరణం మరింత ఉద్రిక్తంగా మారింది. స్పీకర్ ఓం బిర్లా పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు జోక్యం చేసుకున్నారు. లోక్‌సభ నియమావళిని చదివి వినిపిస్తూ.. పత్రికల్లో వచ్చిన క్లిప్పింగులు, ఇంకా ప్రచురణ కాని పుస్తకాలకు సంబంధించిన విషయాలను సభలో ప్రస్తావించరాదని స్పష్టం చేశారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాత్రమే చర్చ జరపాలని రాహుల్‌కు సూచించారు. అయితే రాహుల్ మాట్లాడుతున్న సమయంలో మైక్‌ను నిలిపివేశారని కాంగ్రెస్ సభ్యులు ఆరోపించారు. దీనిపై ప్రతిపక్షం తీవ్ర నిరసనకు దిగడంతో సభా కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడింది. పరిస్థితి అదుపు తప్పడంతో స్పీకర్ లోక్‌సభను మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

## సీఎం వ్యాఖ్యల్లో మరోసారి బయటపడిన కేసీఆర్‌పై ద్వేషం: హరీశ్

ఆంధ్ర పాలకుల వైపు నిలిచిన వ్యక్తికి తెలంగాణ ఉద్యమం, కేసీఆర్ పాత్రపై అవగాహన ఎలా ఉంటుందని ప్రశ్నించారు. ప్రజలు అడిగిన ప్రశ్నలకు కేసులు పెట్టే ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలపై ఉపన్యాసాలు చేయడం విరోధాభాసమని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో కోర్టు తీర్పు రాకముందే 'అక్రమం' అంటూ సీపీ సజ్జనార్ వ్యాఖ్యానించడం ఎంతవరకు సమంజసమని మరో ప్రకటనలో ప్రశ్నించారు. న్యాయ నిర్ణయాలు చెప్పాల్సింది పోలీసు అధికారులు కాదని, న్యాయస్థానాలే తుది తీర్పు ఇవ్వాల్సినవని ఆయన స్పష్టం చేశారు.

# పాదచారుల భద్రతే లక్ష్యంగా స్కైవాక్ నిర్మాణం

## రాయదుర్గం--టీ హబ్ మార్గంలో తొలి దశ పనులు



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 2 (వాయిస్ టుడే): సైబరాబాద్ ఐటీ కారిడార్‌లో పాదచారుల భద్రతను మెరుగుపరచడంతో పాటు ట్రాఫిక్ రద్దీని గణనీయంగా తగ్గించాలనే లక్ష్యంతో రాయదుర్గం మెట్రో స్టేషన్ నుంచి టీ హబ్ వరకు తొలి దశ స్కైవాక్ నిర్మాణానికి చర్యలు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్., నేతృత్వంలో అధికారుల బృందం సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించింది. ఈ స్కైవాక్ రాయదుర్గం మెట్రో స్టేషన్ నుంచి ఐకియా ఫ్లైఓవర్, ఐఓసీఎల్ మీదుగా టీ హబ్ వరకు విస్తరించనుంది. ఐటీ కంపెనీలు, కార్యాలయాలు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో పాదచారుల రాకపోకలు ఎక్కువగా ఉండటంతో పాటు ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. స్కైవాక్ నిర్మాణంతో వాహనాల రాకపోకలు సజావుగా సాగడంతో పాటు పాదచారులు ప్రమాదాలు లేకుండా రహదారి దాటే వీలు కలగనుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే ట్రాఫిక్ రద్దీ సుమారు 30 శాతం వరకు తగ్గే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును ఎస్సీఎస్సీ సహకారంతో వివిధ సంస్థల భాగస్వామ్యంతో చేపట్టనున్నాయి. తొలి దశలో సుమారు 500 మీటర్ల పొడవు గల స్కైవాక్‌ను నిర్మించనున్నారు. అలాగే టీ హబ్ నుంచి మైండ్ స్పేస్ సీ--గేట్ వరకు సుమారు 400 మీటర్ల పొడవైన అండర్‌పాస్ (టన్నెల్) నిర్మాణానికి కూడా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ (ఐఏఎల్ఏ) ద్వారా తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీఐఐసీ) నుంచి ప్రభుత్వానికి ఈ ప్రతిపాదనలు పంపనున్నారు. భవిష్యత్తులో ఈ స్కైవాక్‌ను ఇతర ప్రాంతాలకు విస్తరించేలా ప్రణాళికలు రూపొందించారు. ఈ పనుల పురోగతిని జీహెచ్ఎంసీ, టీజీఐఐసీ, ఐఏఎల్ఏ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశాల ద్వారా క్రమం తప్పకుండా పర్యవేక్షించనున్నారు. సీపీ వెంట కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ ఐపీఎస్, శేరిలింగంపల్లి ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్, మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి కుమార్, ట్రాఫిక్ ఏడీసీపీ హనుమంతరావు, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, మాదాపూర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ కుమార్, రాయదుర్గం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పవన్, ఎస్సీఎస్సీ సీఈవో నావెద్, రహేజా మైండ్ స్పేస్, సత్య, దివ్యశ్రీ, ఫీనిక్స్ గ్రూప్ సంస్థల ప్రతినిధులు ఉన్నారు.



## తప్పిపోయిన బాలుడునీ తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

### మియాపూర్ పోలీసుల పనితీరు భేష్..

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 2 (వాయిస్ టుడే): తప్పిపోయిన బాలుడిని క్షేమంగా తల్లిదండ్రులకు మియాపూర్ పోలీసులు. మియాపూర్ అప్పగించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. మియాపూర్ న్యూ కాలనీకి చెందిన రాజేష్ కొడుకు సిద్ధార్థ్ (5) సోమవారం (ఈరోజు) ఉదయం ఇంటి బయట ఆడుకుంటూ ఒక కిలోమీటర్ దూరం వెళ్లి తప్పిపోయాడు. పెట్రోలింగ్ నిర్వహిస్తున్న మియాపూర్ పోలీసులు బాలుడిని గుర్తించి రెండు గంటల పాటు శ్రమించి తిరిగి వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ఎంత వెతికినా ప్రయోజనం లేకపోవడంతో బాలుడి ఆచూకీ కోసం పోలీసులకు ఫిర్యాదు చేద్దామనుకున్న నేపథ్యంలో పోలీసులే ముందస్తుగా తమ బాబును గుర్తించి వారికి క్షేమంగా అప్పగించడం పై తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.



## శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మదేవి కళ్యాణ మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 2( వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బౌరంపేట గ్రామంలో నిర్వహించిన శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి మరియు శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మదేవి కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్వామి మరియు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఐశ్వర్యం మరియు సమృద్ధితో ఉండాలని ప్రార్థనలు చేశారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, శాంతి మరియు సాంప్రదాయ విలువలను బలోపేతం చేస్తాయని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో చైర్మన్ పద్మరెడ్డి, ఎం. యాది రెడ్డి, విజయ్ గౌడ్, చింత సురేష్, ఆకుల యాదయ్య, చింత మల్లేష్, భుజంగ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, నర్సింహా యాదవ్, బాల్రాజ్, జి. సత్యనారాయణ, ఎం. జంగారెడ్డి, నవీన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధునోళ్ల సంజీవ రెడ్డి, మైసి గారి శ్రీనివాస్, శివ, గురువ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మున్సిపాలిటీ ఎన్నికల్లో ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను గెలిపించి బీసీల ఐక్యత చాటాలి

### బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాణాల అజయ్ కుమార్..



హైదరాబాద్: ఫిబ్రవరి 02; (వాయిస్ టూ డే): తెలంగాణలో జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను గెలిపించి బీసీల ఐక్యత చాటాలి బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి , మాజీ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాణాల అజయ్ కుమార్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి బీసీలను నమ్మించి మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ స్వతంత్ర అభ్యర్థులు ఎవరు కూడా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఎన్నికలలో ఉపసంహరణకు పాల్పడద్దని బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ అరుణ్ బాబు సూచించారని,బీసీ అభ్యర్థులకు బీసీ సంక్షేమ సంఘం అండగా ఉంటుందని డాక్టర్ అరుణ్ బాబు తెలిపారు. మున్సిపాలిటీ ఎన్నికలలో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని ఆయన కోరారు. రేపు జరగబోయేటటువంటి బి.సి. ఉద్యమానికి టైగర్ ఆర్ కృష్ణన్న నాయకత్వంలోమరియు డాక్టర్ అరుణ్ బాబు సలహాల మేరకు విద్యార్థులు మేధావులు బి.సి. లు అందరం ఒక తాటికి వచ్చినట్లయితే మన రిజర్వేషన్లు సాధించుకొని రాబోయే తరాలకీ మంచి బంగారు బాట వేసిన వాళ్ళం అవుతాం అని బాణాల అజయ్ కుమార్ అన్నారు



## సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరం - మందుముల పరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని లిఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి గారు అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో , రమంతపూర్ డివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ రఫిక్, నాచారం డివిజన్ అధ్యక్షుడు బండారి శ్రీకాంత్ గౌడ్, కృష్ణా రెడ్డి గారు, ఈగ అంజయ్య ముదిరాజ్, కొంపల్లి బాలరాజ్,ఆకిటి ఆగం రెడ్డి వల్లపు శ్రీకాంత్ యాదవ్, ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు అరుణ్ పటేల్, లూకాస్,మహేంద్ర ముదిరాజ్, సాగ శ్రీధర్, నవీన్ యాదవ్, గోవింద్ కుమార్, సుధాకర్, డేవిడ్,బుల్లెట్ అశోక్,మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.



## మేడ్చల్ మల్కాజ్గిరి జోన్‌పై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలి

### - టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్

కూకట్ పల్లి; ఫిబ్రవరి2(వాయిస్ టుడే) మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లో రూ.4 కోట్ల నిధులపై స్పష్టమైన డైరెక్షన్ ఇచ్చిన బండి రమేష్ మల్కాజ్గిరి జోన్ పరిధిలో అభివృద్ధి వేగం పెంచడమే లక్ష్యంగా టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ పార్టీ నాయకులతో కలిసి సోమవారం జోనల్ కమిషనర్ సంచిత్ గంగావర్ ను ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ భేటీ కేవలం మర్యాదపూర్వక సమావేశం కాకుండా, ప్రజా సమస్యల పరిష్కారానికి స్పష్టమైన రాజకీయ సంకల్పాన్ని చాటే సమావేశంగా నిలిచింది. ప్రకాశ్ నగర్, ఫతేనగర్, బోయినపల్లి, హస్మత్ పేట డివిజన్లలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఒక్కొక్కటిగా వివరించిన బండి రమేష్, ఇన్‌చార్జ్ మంత్రి శ్రీధర్ బాబు చొరవతో విడుదలైన రూ.4 కోట్ల నిధులు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలి తప్ప, కాగితాలకే పరిమితం కావద్దు అని గట్టిగా సూచించారు. బోయినపల్లి చెరువులో గుర్రపుడెక్క తొలగించి సుందరీకరణ చేపట్టాలి, ప్రకాశ్ నగర్ పరిధిలోని ఎస్సీ--బీసీ కాలనీల్లో వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ, ఇవి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి లక్ష్యాలకు ప్రతిబింబంగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ అంశాలపై జోనల్ కమిషనర్ సంచిత్ గంగావర్ సానుకూల స్పందన వ్యక్తం చేయడం, కాంగ్రెస్ పార్టీ తీసుకుంటున్న అభివృద్ధి దిశకు అధికారిక స్థాయిలో లభించిన మద్దతుగా పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పోరాటం, పరిపాలనా స్థాయిలో చర్చలు -- ఇదే బండి రమేష్ నాయకత్వ శైలి అని ఈ సమావేశం మరోసారి నిరూపించింది. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, దండుగుల యాదగిరి, రమేష్, కే. రమేష్, మల్లికార్జున యాదవ్, షహేన్షా, అరుణ్, పర్వేజ్, రమాదేవి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని సమావేశానికి బలాన్ని చేకూర్చారు.




## సమస్యలపై చర్చ కార్యక్రమంలో పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్

జూబ్లీహిల్స్ 2 ఫిబ్రవరి( వాయిస్ టుడే): ఎర్రగడ్డ డివిజన్ పరిధి లోని హిమకిర్తి అపార్ట్మెంట్.. కళ్యాణ్ నగర్ వెంచర్-3 లో ఏర్పాటు చేసిన వినతి పత్రాల స్వీకారణ కార్యక్రమంలో పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ ఎమ్మెల్యే ను స్థానిక ప్రజలు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.లిఈ సందర్భంగా ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ మాట్లాడుతూ..ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని కాలనీలు, బస్తీలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలనే ఉద్దేశంతో వినతి పత్రాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు..లిప్రజలు ప్రత్యేక్షంగా వివరించి లిఖిత పూర్వకంగా అందజేసిన ప్రతి వినతి పత్రాన్ని పరిశీలించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి దశలవారీగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు..లితాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి తమ ప్రాధాన్యత ఎప్పుడూ ప్రజల సంక్షేమమేనని స్పష్టం చేశారు..లిప్రజల సహకారంతో ఎర్రగడ్డ డివిజన్ మరియు కళ్యాణ్ నగర్ ప్రాంతాలను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు..లిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ లీడర్ మోసిన్ కురేషి.. . సదాశియాదవ్...ఎల్లం శ్రీనివాసరెడ్డి.. రవి గౌడ్..ఎర్రా కృష్ణ కుమార్...నయీమ్. కాలనీవాసులు . కాంగ్రెస్ పార్టీ నాయకులు.. కార్యకర్తలు..స్థానిక ప్రజలు.. మహిళలు.. తదితరులు పాల్గొన్నారు..



## ప్రగతి ఎనక్లేవ్‌లో పార్కు నిర్మాణ పనులకు శంకుస్థాపన

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 2 (వాయిస్ టుడే): మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రగతి ఎనక్లేవ్ కాలనీలో రూ.36 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే పార్కు నిర్మాణ పనులకు పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, ప్రగతి ఎన్‌క్లేవ్ కాలనీ అధ్యక్షుడు అట్టేపల్లి రామప్రభు, స్థానిక నాయకులు, కాలనీ వాసులతో కలసి శంకుస్థాపన చెసారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీ శ్రీ శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి మల్లన్న జాతర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 2 ( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్, భౌరంపేట్ లో రేణుకా ఎల్లమ్మ మల్లన్న జాతర కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. ఇలాంటి సంప్రదాయ పండుగలు మన సంస్కృతి, ఐక్యతకు ప్రతీకలని పేర్కొన్నారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని కుత్బుల్లాపూర్ నియోజవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభిపూర్ క్రిష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భౌరంపేట్ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి మాజీ కౌన్సిలర్లు నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మురళి యాదవ్, విష్ణు వర్ధన్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు యస్ వి సురేందర్ రెడ్డి, పోలీస్ గోవింద్ రెడ్డి, ధర్మారెడ్డి, పాక్స్ డైరెక్టర్లు జీతయ్య, మహిపాల్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బీసీ కమిషన్ చైర్మన్ గోపి శెట్టి నిరంజన్ చేతుల మీదుగా 'వాయిస్ టుడే' నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

### హైదరాబాద్ బీసీ కమిషన్ కార్యాలయంలో ఘనంగా కార్యక్రమం



కూకట్ పల్లి; ఫిబ్రవరి 2(వాయిస్ టుడే): హైదరాబాద్‌లోని బీసీ కమిషన్ కార్యాలయంలో వాయిస్ టుడే 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్యాలెండర్‌ను పరిశీలించిన ఆయన, వాయిస్ టుడే సంస్థ చేపడుతున్న సామాజిక, ప్రజా సమస్యలపై అవగాహన కల్పించే కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ ఉమ్మడి జంటనగరాల ఆలయాల కమిటీ చైర్మన్ గోపిశెట్టి రాఘవేందర్, వాయిస్ టుడే కో-ఆర్డినేటర్ దాదె వెంకట్, పగడాల వెంకటేష్ తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. క్యాలెండర్ రూపకల్పన ఆకర్షణీయంగా ఉండటంతో పాటు, ప్రజలకు అవసరమైన సందేశాలను అందించేలా రూపొందించ బడిందని వారు తెలిపారు. నూతన సంవత్సరంలో వాయిస్ టుడే మరింత ప్రజాదరణ పొందుతూ, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆకాంక్షించారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
మంగళవారం 3 ఫిబ్రవరి 2026

## కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు మేలు చేసే కార్మిక వ్యతిరేక 'లేబర్ కోడ్స్'ను వెంటనే రద్దు చేయాలి

**డీవైఎఫ్ఐ మేడ్చల్ జిల్లా నాయకులు చైతన్య రెడ్డి డిమాండ్**

**లేబర్ కోడ్స్ రద్దు కోరుతూ దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని డీవైఎఫ్ఐ పిలుపు**



కూకట్ పల్లి; ఫిబ్రవరి 2(వాయిస్ టుడే) కేంద్రంలోని ప్రభుత్వ కార్పొరేట్ శక్తులకు మేలు చేసే విధంగా కార్మిక వ్యతిరేక 'లేబర్ కోడ్స్'ను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ తదితర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఈ నెల 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు, రైతులు, యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) మేడ్చల్ జిల్లా కమిటి పిలుపునిచ్చింది. ఈ సమ్మెకు మద్దతుగా సోమవారం జిల్లా నాయకులు చైతన్య రెడ్డి పత్రికా ప్రకటన విడుదల చేసారు. లేబర్ కోడ్స్ అమలులోకి వస్తే దేశం మళ్లీ బానిస వ్యవస్థ వైపు నడుస్తుందని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ఈ చట్టాల ద్వారా యాజమాన్యానికి కార్మికులను ఇష్టానుసారంగా నియమించుకునే, తొలగించే అధికారం లభిస్తుందని, ఫలితంగా శాశ్వత ఉద్యోగాలు తగ్గి కాంట్రాక్ట్, క్యాజువల్ ఉద్యోగాలు పెరిగే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. దీంతో కోట్లాది కార్మికులు ఉద్యోగ భద్రత కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేసింది. కొత్త చట్టాల ప్రకారం రోజుకు 8 గంటల బదులు 12 గంటల వరకు పని చేయించే అవకాశాన్ని కల్పించడం కార్మికుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని, అదనపు పని చేసినా సరైన ఓవర్‌టైమ్ వేతనం ఉండదని విమర్శించింది. ఇది కార్మికుల కుటుంబ జీవితం, సామాజిక జీవనాన్ని కూడా దెబ్బతీస్తుందని పేర్కొంది. ట్రేడ్ యూనియన్ల హక్కులను హరిస్తూ, సమ్మె చేయాలంటే ముందస్తు అనుమతులు, నోటీసులు తప్పనిసరి చేయడం ద్వారా సంఘటిత పోరాటాలను అణిచివేయాలనే కుట్ర ఈ చట్టాల్లో స్పష్టంగా కనిపిస్తోందని ఆరోపించింది. అలాగే ఈఎస్ఐ, పీఎఫ్, గ్రాట్యుటీ వంటి సామాజిక భద్రతా పథకాలు బలహీనపడతాయని, ముఖ్యంగా అసంఘటిత రంగంలో పనిచేసే కోట్లాది కార్మికులు ఎలాంటి రక్షణ లేకుండా మిగిలిపోతారని తెలిపింది. లేబర్ కోడ్స్ వల్ల లాభపడేది కేవలం కార్పొరేట్ సంస్థలేనని, నష్టపోయేది దేశ సంపదను సృష్టించే కార్మిక వర్గమేనని స్పష్టం చేసింది. కార్మికులను హక్కుల్లేని యంత్రాల్లా మార్చడమే ఈ చట్టాల అసలు ఉద్దేశమని విమర్శించారు. ఇది కేవలం కార్మికుల సమస్య మాత్రమే కాదని, ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడిగా భావించాలని, లేబర్ కోడ్స్ రద్దయ్యే వరకు పోరాటం ఆగదని ప్రకటిస్తూ ఈ నెల 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఆయన కార్మికులు, యువత, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ం



## దేశం కోసం ప్రాణాలు అర్పించిన షాహీద్ నందరాజ్ గౌడ్‌కు ఘన నివాళులు..

హైదరాబాద్ : ఫిబ్రవరి 02;( వాయిస్ టూ డే): దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరుడు, అయోధ్య కర సేవక్, బీజేపీ తిలక్‌నగర్ మాజీ కార్పొరేటర్, బీజేపీ యువమోర్చా గ్రేటర్ హైదరాబాద్ మాజీ అధ్యక్షుడు షాహీద్ నందరాజ్ గౌడ్ 33వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. బాగ్ అంబర్‌పేట్‌లోని అయ్యప్ప టెంపుల్ రోడ్డులో ఉన్న నందరాజ్ గౌడ్ స్మారక స్థూపం వద్ద సోమవారం నిర్వహించిన వర్ధంతి సభలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. దేశ ధర్మ రక్షణ కోసం పోరాడిన మహనీయుడు నందరాజ్ గౌడ్ అని, ఐ.ఎస్.ఐ. ఉగ్రవాదుల చేతిలో హత్యకు గురై అమరుడైన ఆయన త్యాగం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రజల పక్షాన నిలబడి న్యాయం కోసం పోరాడిన అద్భుతాధ్యక్షుడిగా ఆయన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఆయన ఆశయాల సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని, బీజేపీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తామని నేతలు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. గౌతమ్ రెడ్డి, ధనుంజయ్, చక్కు జగన్, షాహీద్ నందరాజ్ గౌడ్ సతీమణి లలిత నందరాజ్ గౌడ్, రోహిత్ గౌడ్, సెంట్రల్ జిల్లా బీజేపీ ఆఫీస్ కార్యదర్శి లంకల దీపక్ రెడ్డి, మాజీ మంత్రి కృష్ణ యాదవ్, రవి ప్రసాద్, డివిజన్ అధ్యక్షుడు నాగరాజు చారి తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి ఎన్నికలో అడ్డగుట్టను సిపిఐకి కేటాయించాలి

**సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్...**

సికింద్రాబాద్, ఫిబ్రవరి 02 (వాయిస్ టుడే ప్రతినిధి): రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో అడ్డగుట్ట ను సిపిఐ కి కేటాయించాలని సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం అడ్డగుట్ట సిపిఐ కార్యాలయం శ్రామిక భవన్ లో గౌరీ నాగరాజ్ అధ్యక్షన సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కాంపల్లి శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ... కమ్యూనిస్టుల రాజీలేని పోరాట ఫలితంగానే అడ్డగుట్ట ఏర్పాటయిందని, ఏర్పాటులో కమ్యూనిస్టు పార్టీ నాయకులు త్యాగాలు ఉన్నాయన్నారు. అడ్డగుట్ట సమస్యల పట్ల సంపూర్ణమైన అవగాహన ఉన్నందున రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో సిపిఐ పార్టీకి కార్పొరేటర్ టికెట్ కేటాయించాలని కాంగ్రెస్ పార్టీని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అడ్డగుట్ట లో సమస్యల పరిష్కారానికి, పార్టీ బలోపేతాని కై రానున్న రోజుల్లో ప్రత్యేక కార్యాచరణతో ప్రజల్లోకి వెళతామన్నారు. పార్టీ గ్రామీకరణమైన కార్యకర్తలు పార్టీ బలోపేతానికై పూర్తిస్థాయిలో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పాకాల యాదగిరి, సింగారయ్య, వెంకటేష్, అంజి, యాదగిరి, దస్తగిరి, కొండల్, రఫిక్ , భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధికి రూ. 5,454 కోట్ల నిధుల కేటాయింపు

**రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్...**

**తెలంగాణ రాష్ట్రంలో రైలు నెట్‌వర్క్ అభివృద్ధి కోసం రూ. 47,984 కోట్లతో వివిధ రైల్వే ప్రాజెక్టుల పురోగతి...**

సికింద్రాబాద్, ఫిబ్రవరి 02 (వాయిస్ టుడే ప్రతినిధి): రైల్వేలకు కేటాయింపులతో కూడిన కేంద్ర బడ్జెట్‌ను 01 ఫిబ్రవరి 2026 న పార్లమెంట్‌లో సమర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర రైల్వే, సమాచార ఁ ప్రసార శాఖ, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్, న్యూఢిల్లీ నుండి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించిన కేటాయింపుల ముఖ్యాంశాల పై సోమవారం వర్చువల్ గా సికింద్రాబాద్ లోని రైల్‌నిలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ 2026-2027 సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్రానికి రికార్డు స్థాయిలో రూ.5,454 కోట్ల బడ్జెట్ కేటాయింపులు మంజూరు అయ్యాయని తెలిపారు. 2009-14 సంవత్సరాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వార్షిక సగటు బడ్జెట్ వ్యయం రూ. 886 కోట్లు మాత్రమే అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణకు బడ్జెట్ కేటాయింపులు 2009-14 మధ్య కాలంలో ఉమ్మడి రాష్ట్రానికి జరిగిన సగటు కేటాయింపులతో పోలిస్తే దాదాపు ఆరు రెట్లు పెరిగిందని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో రూ. 47,984 కోట్ల విలువైన వివిధ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు అమలు చేయబడుతున్నాయని, తెలంగాణలోని రైల్వే నెట్‌వర్క్ ఇప్పుడు 100శాతం విద్యుదీకరించబడిందని తెలియజేశారు. దేశవ్యాప్తంగా ఏడు హైస్పీడ్ రైల్ కారిడార్లను ప్రకటించారన్నారు. ఈ ఏడు హైస్పీడ్ రైల్ కారిడార్ల లో మూడు హైదరాబాద్ నుండి ముగించడం / ప్రారంభించడం వలన ఇవి ప్రయాణ సౌకర్యాన్ని మెరుగు పరుస్తాయనీ, ఈ 3 హైస్పీడ్ రైల్ కారిడార్లు ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గించడంలో సహాయ పడతాయన్నారు. ఈ కారిడార్ ఒక త్రిభుజాన్ని ఏర్పరుస్తుందనీ, విద్య, ఆరోగ్యం, వ్యాపారం మొదలైన వాటికి దోహదపడే ఆర్థిక వృద్ధి కారిడార్‌గా పనిచేస్తుందన్నారు. ఈ హైస్పీడ్ రైళ్ల ను ప్రవేశపెట్టడం తో హైదరాబాద్ - బెంగళూరు మధ్య ప్రయాణ సమయం 2 గంటలు, హైదరాబాద్ - చెన్నై 02.55 నిమిషాలు, హైదరాబాద్ - పూణే మధ్య ప్రయాణ సమయం 01.55 నిమిషాలు ఉంటుందని తెలిపారు. ఈ నిరంతర ప్రయత్నం అనుసంధానాన్ని బలోపేతం చేయడానికి, ప్రయాణ సౌకర్యాన్ని మెరుగుపరచడానికి, అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక, ఆర్థిక కేంద్రంగా తెలంగాణ వృద్ధికి మద్దతు ఇస్తుందన్నారు. ఈ సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, ఇతర సీనియర్ రైల్వే అధికారులు పాల్గొన్నారు.



## మహిళల భద్రతే మా ప్రాధాన్యత

**మహిళా భద్రత డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ టి. ఉషా రాణి...**

సికింద్రాబాద్, ఫిబ్రవరి 02 (వాయిస్ టుడే ప్రతినిధి): మహిళల భద్రతే తమ ప్రాధాన్యత అని మల్కాజ్‌గిరి కమిషనరేట్ మహిళా భద్రత డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ టి. ఉషా రాణి చెప్పారు. ఈ మేరకు సోమవారం ఎల్‌బీనగర్ లోని సీపీ క్యాంప్ ఆఫీస్‌లో ఈవ్-టీజర్లకు కౌన్సెలింగ్ సెషన్ లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉషారాణి మాట్లాడుతూ.. బాలికలు, మహిళలను వేధించే ఎవరినీ పోలీసులు వదిలిపెట్టరని, మహిళలు భయం లేకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని కోరారు. బస్ స్టాండ్‌లు, రైల్వే స్టేషన్‌లు, మెట్రో స్టేషన్‌లు, పాఠశాలలు, కళాశాలలు, కూరగాయల మార్కెట్‌లు ఇతర బహిరంగ ప్రదేశాలలో షీ టీమ్‌లు సాధారణ దుస్తులలో మోసపూరిత ఆపరేషన్లు నిర్వహిస్తున్నాయని ఆమె తెలియజేశారు. మహిళలను వేధించే వ్యక్తులను సరైన ఆధారాలతో పట్టుకుని, కోర్టుల ముందు హాజరుపరుస్తున్నామన్నారు. వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ అందిస్తున్నామన్నారు. ఈ కాలంలో, మహిళలు, బాలికలపై వేధింపులకు పాల్పడిన మొత్తం 81 మంది నేరస్తులను (64 మంది మేజర్లు,17 మంది మైనర్లు) షీ టీమ్స్ అరెస్టు చేశాయనీ, ఎల్బీనగర్ లోని సి పి క్యాంప్ ఆఫీస్‌లో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో, ప్రొఫెషనల్ కౌన్సెలర్ల సహాయంతో కౌన్సెలింగ్ అందించామన్నారు. వేధింపులను ఎదుర్కొంటున్న మహిళలు తక్షణమే మల్కాజ్‌గిరి వాట్సాప్ నంబర్: 8712662111 కు గాని లేదా సంబంధిత ప్రాంతం షీ టీమ్ నంబర్ల ద్వారా షీ టీమ్‌లను సంప్రదించాలని సూచించారు..

బేగంపేట -- 8712665300, జవహర్‌నగర్-8712662601,ఎల్‌బీనగర్-- 8712662602, మల్కాజ్‌గిరి 8712662603, మేడిపల్లి 8712662600, వనస్థలిపురం8712662604, ఉప్పల్ 87126652990 మహిళలు భయం లేకుండా సంఘటనలను నివేదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్స్ ఏసీపీ పి. వెంకటేశ్వర్లు, ఇన్‌స్పెక్టర్ ఎం. ముని, అడ్మిన్ ఎస్సై రాజు, షీ టీమ్ సిబ్బంది మరియు కౌన్సెలర్లు పాల్గొన్నారు.

## నేడు డెఫ్ రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు

**డెఫ్‌లు ఆటలో పాల్గొని విజయవంతం చేయండి...**

**తెలంగాణ రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ డెఫ్...**



సికింద్రాబాద్ ఫిబ్రవరి 2 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ డెఫ్ 10 వ వార్షికోత్సవం సందర్భంగా ఒక రోజు రాష్ట్ర స్థాయి క్రికెట్ మ్యాచ్ ను నేడు గుర్రం గూడా లోని జివిఆర్ క్రికెట్ గ్రౌండ్ లో నిర్వహించనున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు చిరంజీవి, సెక్రటరీ వల్లభనేని ప్రసాద్, భారతి లు తెలిపారు. ఈ పోటీలలో మహిళా, పురుషుల డెఫ్ లు ఆటలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో డి ఎస్ డి జాతీయ కన్వీనర్ కాటమోని వెంకటేష్ గౌడ్ తదితర డెఫ్ లు పాల్గొన్నారు.

## నాచారం డివిజన్ పరిధిలో బిజెపి నాయకులపై బిఆర్ఎస్ కార్పొరేటర్ భర్త దౌర్జన్యం

**దాడి చేసిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి**

**బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్..**

నాచారం (వాయిస్ టుడే):నాచారం డివిజన్ పరిధిలోని రైతు బజార్ లోని బోర్ మోటార్ గత 2 నెలలుగా పనిచేయట్లేదు అని స్థానికులు తెలియచేయడం తో మోటార్ ను పరిశీలించిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్. బోర్ మరమ్మత్తులు చేసే వారితో మాట్లాడటం జరిగింది.అనంతరం ఈరోజు బోర్ మరమ్మత్తులు జరుగుతున్నాయి అని తెలుసుకుని అక్కడి రావడం జరిగింది.పనులు పరిశీలిస్తున్న గోపాల్ గౌడ్ దగ్గరకు అప్పుడే వచ్చిన సాయిజెన్ శేఖర్ పరుష పదజాలంతో అసభ్య పదాలతో దుర్భాషలాడుతూ ఒక రాడ్‌తో కొట్టడానికి పైకి రావడం జరిగింది.. రక్తం కళ్ళ చూస్తా,రాజకీయం చేయాలంటే బయపడాలని బెదిరించిన సాయిజెన్ శేఖర్.సాయిజెన్ శేఖర్ తీరును నిరసిస్తూ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక నాచారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన పోతగాని గోపాల్ గౌడ్ , స్థానిక బిజెపి నాయకులు మల్కా ప్రకాష్, రాజిరెడ్డి, యోగేశ్వర్ రెడ్డి,నవీన్ గౌడ్,దయ గౌడ్, అభిషేక్, సాయి గౌడ్, శ్రీనివాస్ యాదవ్, కృష్ణ గౌడ్,వెంకటేష్, నవీన్ చింటు,క్రాంతికుమార్,కళావతి లావణ్య, పార్వతి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాచారంలో ఘనంగా సుదర్శన హోమం

**బీజేపీ నాయకులు మల్లెల నర్సింగ్‌రావు ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో కార్యక్రమం**





నాచారం (వాయిస్ టుడే ):లోక కళ్యాణం కోసం బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల నర్సింగ్ రావు జన్మదినోత్సవ సందర్భంగా సోమవారం నాచారం కార్తికేయ నగర్‌లో మల్లెల నర్సింగ్ రావు, రేణుక ఆధ్వర్యంలో సుదర్శన హోమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ హోమాన్ని భక్తిశ్రద్ధలతో, వేదోక్త విధానంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి ఆలయ అర్చకులు నరసింహ మూర్తి పర్యవేక్షణలో అర్చక బృందం సుదర్శన హోమాన్ని నిర్వహించగా, వేద పండితులు హోమం యొక్క ప్రాముఖ్యత, విశిష్టతలను భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా పండితులు మాట్లాడుతూ, సుదర్శన హోమం నిర్వహించడం ద్వారా శక్తివంతమైన యోగం ఏర్పడి శత్రువులపై విజయం సాధించవచ్చని, దుష్టశక్తుల నుంచి రక్షణ లభిస్తుందని తెలిపారు. అలాగే వ్యాపార వృద్ధి, వృత్తి పరంగా ఆర్థిక సమృద్ధి, కుటుంబంలో శాంతి సౌఖ్యాలు కలుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొనడంతో పాటు బీజేపీ, కాంగ్రెస్, టీడీపీ నాయకులు, పలువురు సంక్షేమ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సుదర్శన హోమం ద్వారా స్థానిక ప్రజలకు అనేక శుభఫలితాలు కలుగుతాయని పండితులు తెలిపారు. అనంతరం నర్సింగ్ రావు బర్త్ డే సందర్భంగా పలువురు ఆయనను గజమాలతో సత్కరించి కేకులు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## నాచారం డివిజన్ కార్పొరేటర్ పై అనుచిత వ్యాఖ్యలు

# కార్పొరేటర్ భర్త పై దాడి చేసిన బిజెపి నాయకులు పోతగాని గోపాల్ గౌడ్

నాచారం (వాయిస్ టుడే):నాచారం రైతు బజార్లో ఉన్న బోరు గత కొద్ది రోజులుగా పనిచేయడం లేదు దీనికి కారణం కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు బోరు మోటార్ యొక్క వైరు తెంపుకొని పోవడం జరిగింది. నీళ్లు రాకపోవడంతో రైతు బజార్ వ్యాపారులు మరియు రైతు బజార్ లో ఉన్నటువంటి బస్తీ దవఖాన డాక్టరు నర్సులు కార్పొరేటర్ కు ఫోన్ చేసి నీళ్లు లేకపోవడంతో తమ ఇబ్బందులు తెలియజేయడం జరిగింది. కార్పొరేటర్ మహిళలు ఇబ్బందులు పడుతున్నారని తెలిసి తమ సొంత ఖర్చులతో బోరు మోటర్ రిపేర్ చేయించడానికి ఒప్పుకొని ఈరోజు ఈ బోర్ మోటార్లు బయటికి తీసే ప్రత్యేక టీమ్‌ను పిలిపించి పనులు ప్రారంభించడం జరిగింది. స్థానికంగా మార్కెట్లో ఉన్న వారికి తెలియచేసి బోర్ మోటార్ రిపేర్ చేయించుకోవాలి అని చెప్పడం జరిగింది.



మోటార్ బయటికి తీసిన తర్వాత తెగిపోయిన వైర్లు మార్చడానికి కొత్త వైర్లు కావాలని ఫోన్ చేయడంతో వైర్ కొని పంపడం జరిగింది. ఇంతలో నాచారం డివిజన్ కు చెందిన బిజెపి నాయకుడు పోతగాని గోపాల్ గౌడ్ మరియు కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి లు బోరు రిపేరు చేస్తున్న ప్రదేశానికి వచ్చి ఫోటోలు దిగడం జరిగింది. కార్పొరేటర్ తమ సొంత ఖర్చులతో బోరు మోటర్ రిపేరు చేయిస్తున్నారు మీరు ఎందుకు ఇక్కడికి వచ్చారు అని అడగడంతో గొడవకు దిగాడు. ఈ విషయం తెలిసిన నేను బోర్ రిపేర్ జరుగుతున్న ప్రదేశానికి వెళ్లడంతో గోపాల్ గౌడ్ కార్పొరేటర్ అని కూడా చూడకుండా ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడాడు మీరు ఇంతవరకు ఎందుకు చేయలేదు నేను చేయిస్తుండే కదా అని దౌర్జన్యంగా ఒక మహిళా కార్పొరేటర్ పై మర్యాద లేకుండా ప్రవర్తించాడు. ఈ విషయం తెలిసిన కార్పొరేటర్ భర్త సాయిజన్ శేఖర్ సంఘటన స్థలానికి రావడం జరిగింది వచ్చి వాస్తవానికి ఈ బోర్ రిపేర్ చేపించేది ఎవరు అని బోర్ రిపేర్ చేసే వ్యక్తులను పిలిపించి అడగడం జరిగింది. ఇది విన్న తర్వాత కూడా గోపాల్ గౌడ్ అక్కడి నుంచి వెళ్లకుండా కార్పొరేటర్ భర్తతో గొడవ పడుతున్నాడు.

ఇంతలో కార్పొరేటర్ భర్త సాయి జన్ శేకర్ రాజకీయంగా ఎదుర్కోలేక ఇలా నేను చేస్తున్న పని వద్ద వచ్చి ఫోటోలు దిగడం ఇది సంస్కారం కాదు అని అనడంతో అక్కడ నుంచి వెళ్ళిపోకుండా అక్కడే ఉండి మీరు ఎవరు నాకు చెప్పడానికి అంటూ కావాలని గొడవ చేసే ఉద్దేశంతో సాయిజం శేఖర్ అనని మాటల్ని అన్నట్లుగా అందరి ముందు మాట్లాడడంతో వీడియో రికార్డ్ ఉంది కదా చెక్ చేసుకో నేను కేవలం దమ్ము మాత్రమే అన్నాను మీరు ఇంకా కల్పించి అంటున్నారు అని చెప్పడంతో అక్కడ తోపులాట జరిగింది. ఈ తోపులాటలో గోపాల్ గౌడ్ ఏ వస్తువుతో నన్ను గాయపరిచాడో తెలియదు కానీ నా చేతిపై మూడు ప్రదేశాలలో విపరీతమైన దాయమై రక్తస్రావం జరిగింది. గోపాల్ గౌడ్ అనే వ్యక్తి అతని ఇంటి ముందు కూడా డ్రైనేజీ మరియు రోడ్లు వేసే సమయంలో కూడా ఇలాగే ప్రవర్తించి అప్పటి ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి తో కార్పొరేటర్ తో గొడవపడ్డాడు. గత వారం క్రితం కూడా నాచారంలో దోమల సమస్యపైధర్నా చేస్తూ ఒక మహిళా కార్పొరేటర్ అని కూడా మర్యాద లేకుండా వారి మనుషుల తో ఇష్టం వచ్చినట్లుగా కించపరిచే విధంగా మాట్లాడించాడు. ఇదే విషయమై కార్పోరేటర్ తన భర్తతో కలిసి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. రాజకీయంగా ఎదుర్కోలేక నాచారం డివిజన్లో 10 సంవత్సరాల కాలంలో ఎనలేని కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేసిన వీరితో గెలవడం వల్లభమని తెలిసి కాంగ్రెస్ మరియు బిజెపి నాయకులు కలిసికట్టుగా నా పైన బుదదజల్లే ప్రయత్నం చేస్తున్నారు అని కార్పొరేటర్ ఆవేదన వ్యక్తం చేశారు

## భారీగా పెరుగుతున్న బంగారం ధరలు

# గోల్డ్ ప్రియులకు ఇదొక డేంజర్ బాల్

హైదరాబాద్ (వాయిస్ టుడే) ఫిబ్రవరి 2 : పట్టపగలు లేకుండా పెరిగిపోతుంది బంగారం రేటు ఏ రోజు కా రోజు సరికొత్త రికార్డులను క్రియేట్ చేస్తుంది బంగారం ధర పెరుగుదమంటే అది కొన్నవాళ్లు ఆనందం ఉండాలి కానీ ప్రస్తుతం బంగారం కొన్న వాళ్లలో ఒక రకమైన భయం మొదలైంది ఎందుకంటే బంగారం ధర నిజంగా పెరుగుతుందా? లేక ఎవరైనా కావాలని పెంచుతున్నారా? అనే సందేహం వారిని వెంటాడుతుంది గతంలో జరిగిన పరిణామాలు కూడా అందుకు కారణం 2025 లోనే బంగారం ధర 60 శాతం పెరిగింది. ఇది మామూలు పెరుగుదల కాదు.. అసాధారణమైన పెరుగుదల. ఇది ఒక రకంగా బబుల్ అంటున్నారు ఎక్స్ పర్సన్స్ ఈ ఎప్పుడైనా తగ్గిపోవచ్చని సామాన్యులు ఆ ట్రాప్ లో పడవద్దని హెచ్చరిస్తున్నారు



బంగారం ధర ఈ స్థాయిలో పెరుగుతులకు విదేశీ సమస్యల రిపోర్ట్స్ మాయాజాలం కూడా కారణం కావచ్చు అన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది మార్కెట్ గరిష్ట సాయిలు ఉన్నప్పుడు గోల్డ్ మ్యాన్ సాక్స్. జె పి మోర్గాన్ వంటి పెద్ద పెద్ద విదేశీ రీసెర్చ్ సంస్థలు బంగారం ఇంకా పెరుగుతుంది అంటూ పాజిటివ్ రిపోర్ట్స్ ఇస్తాయి సామాన్యులు ఆ రిపోర్ట్స్ నమ్మి ఎగబడి కొంటారు అదే సమయంలో ఆ సంస్థలు పెద్ద తమ దగ్గర ఉన్న బంగారాన్ని మెల్లగా అమ్ముకొని లాభాలు తీసుకుంటారు చివరికి రేట్లు పడిపోయాక వాళ్ళు లాభాల్లో ఉంటారు గరిష్ట రేటుకు కొన్న సామాన్యులు మాత్రం నష్టాల్లో చిక్కుకుంటారు ఏదైనా వస్తువు ధర సప్లై సప్లై, డిమాండ్ మీద ఆధారపడి ఉంటుంది కానీ బంగారం ధర మాత్రం లండన్ న్యూయార్క్ లో ఉండే కొన్ని పెద్ద బ్యాంకులు కూడా బలుచుకొని ధరను ఫిక్స్ చేస్తానని ఆరోపణలు ఉన్నాయి ఎందుకంటే గతంలో జెపి మురుగన్ బ్యాంకు స్కిప్పింగ్ అనే స్టుపింగ్ అనే టెక్నిక్ వాడి గోల్డ్ రేట్ ను మాత్రం పెంచేసింది కొనాలని లేకపోయినా లక్ష కొద్దీ ఫిక్స్ ఆర్డర్స్ పెట్టి రేటు పెరిగాక ఆర్డర్ కన్సల్ చేయడమే స్కిప్పింగ్ టెక్నిక్ నేరం బయటపడటంతో ఈ బ్యాంకు ఏకంగా 920 మిలియన్స్ డాలర్ల కంటే కరెన్సీలో సుమారు 7 వేల 600 కోట్ల రూపాయలు జరిమాణం కట్టింది దీన్ని బట్టి మార్కెట్ మ్యానుకులేషన్ నిజమైన తెలుస్తుంది నా పాటతో ఈ ఇన్సూరెన్స్ కంపెనీకి 100 కోట్లు బిజినెస్ ఈ బంగారం ధర బుడగల పేలిపోయి అవకాశముందన్న వాదనకు గతంలో జరిగిన ఘటన కూడా ఆధారం నిలుస్తున్నాయి 1980లోబంగారం రేటు పిక్సెస్ కి వెళ్ళింది దీంతో అందరూ ఎదబడి కొన్నారు తర్వాత 57% పడిపోయింది మళ్ళీ ఆ రేటు రావడానికి 25 ఏళ్లు పట్టింది లేటెస్టా 2011లో కూడా మళ్లీ అలాగే పెరిగింది తర్వాత 45% క్యాష్ అయింది అది కోల్పోవడానికి నాలుగేళ్లు పట్టింది ఇప్పుడు 2026 లో కూడా సేమ్ సీన్ రిపీట్ అయ్యే ఛాన్స్ ఉందని హెచ్చరిస్తున్నారు అనాలిస్టులు సాక్స్ మార్కెట్ కుప్పకూలి లిస్టులు నగదు కోసం బంగారం వెండి ఇటీఎఫ్ లను విక్రయించడం తక్కువ ధరలో దొరుకుతున్న షేర్లను కోడానికి వీటిలో లాభాలను స్వీకరించడం సహజం దీనివల్ల బంగారం వెండి ధరలో పెద్ద ఎత్తున ఎద్దుబాటు వచ్చే అవకాశం ఉంది సామాన్యుల్లో కొనలనే ఆసక్తి ఉంటేనే ఏ వస్తువైనా డిమాండ్ ఉంటుంది ఈసారి వారికి ఆ సెంటిమెంట్ పోతే దాని ధర ఎంత పెరిగిన తగ్గిన పట్టించుకోని వాళ్ళు ఉండడం ఇప్పటికే పేదలకు దూరమైన బంగారం మధ్యతరగతి ప్రజలకు కూడా త్వరలోనే అందని సరుకుగా మారిపోయింది ప్రస్తుతం మన దగ్గర పెళ్లిళ్లు సీజన్ కూడా కోడం తగ్గించేశారు రిటైలర్ మార్కెట్లో కొనుగోలు భారీగా పడిపోయాయి ఇది ఒక డేంజర్ సిగ్నల్ ఎప్పుడైనా సామాన్యులు కొనలేరు అప్పుడు రేట్లు పడం ఖాయం మార్కెట్ విష్ చేసినప్పుడు కూడా అదే చెబుతున్నారు సో బంగారం కొనలంటే వాళ్ళ బి కేర్ఫుల్

# మున్సిపల్ ఎన్నికల్లో 50 శాతం మున్సిపల్ చెర్మన్ పదవులు బీసీలకు కేటాయించాలి

## బీసీ సాధికారత సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ పిలుపు



హైదరాబాద్ / ప్రతినిధి : వాయిస్ టుడే : తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల్లో బీసీ సామాజిక వర్గాలు పార్టీలకు అతీతంగా ఎక్కువ సంఖ్యలో గెలిచి రాజకీయ సాధికారత సాధించుకోవాలని బీసీ సాధికారత సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ కొండ దేవయ్య పటేల్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 116 మున్సిపాలిటీలలో కౌన్సిలర్, చెర్మన్ ఎన్నికలు అలాగే 7 కార్పొరేషన్లకు ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో, ఈ ఎన్నికలను బీసీలకు కీలక అవకాశంగా మలుచుకోవాలని ఆయన పేర్కొన్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

గుర్తులు లేకుండా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బీసీలు 56 శాతం విజయాన్ని సాధించిన విషయం చరిత్రాత్మకమని, అదే స్ఫూర్తితో ఇప్పుడు జరగనున్న మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల్లో కనీసం 60 శాతం బీసీలను గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలుకాకపోవడం దురదృష్టకరమన్నారు. కనీసం కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచిన అభ్యర్థుల్లో 50 శాతం మున్సిపల్ చెర్మన్ పదవులు బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నుంచి గెలిచిన వారిలోనూ బీసీ సామాజిక వర్గాలకు 50 శాతం చెర్మన్ పదవులు ఇవ్వాలని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రెండున్నర కోట్ల మంది బీసీలపై రాజకీయంగా జరుగుతున్న అన్యాయానికి ఎదురు నిలబడే సమయం ఇదేనని, ఈ ఎన్నికలు బీసీల భవిష్యత్ దిశను నిర్ణయిస్తాయని డాక్టర్ కొండ దేవయ్య పటేల్ అన్నారు. ఈ సమావేశంలో బీసీ సాధికారత సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని 33 జిల్లాల్లో బీసీ సాధికారత సంఘం కమిటీలను బలోపేతం చేస్తూ, రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీసీ నాయకులు ఎక్కువ సంఖ్యలో పోటీ చేసేలా కృషి చేస్తామని తెలిపారు. బీసీ హక్కుల కోసం పోరాడే నాయకులందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సాధికారత సంఘం రాష్ట్ర నాయకులు, తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు పటేల్ సంఘం నాయకులు, వివిధ బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముక ఆర్య వైశ్యులు

### రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

హైదరాబాద్, ఫిబ్రవరి 02 : వాయిస్ టుడేబీ దేశ ఆర్థిక వ్యవస్థకు ఆర్యవైశ్యులు వెన్నుముకగా నిలుస్తున్నారని తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. అఖిల భారత ఆర్య వైశ్య పారిశ్రామికవేత్తల ఫోరం( ఎ ఐ ఎ వి ఐ ఎఫ్ ) రజతోత్సవ వేడుకలను ఆదివారం రాత్రి నానక్ రామ్ గూడ, ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్ లోని ప్రధాన్ కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించారు. ఎ ఐ ఎ వి ఐ ఎఫ్ అధ్యక్షులు రాంబాబు పబ్బిశెట్టి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ బత్తుల, సంయుక్త కార్యదర్శి కాశి విశ్వనాథం చింత, ట్రెజరర్ విజయ ప్రసాద్ గుంపల్లి, కన్వీనర్ మంచి రాజశేఖర్, మీడియా చైర్మన్ ఎర్రం బాలకృష్ణ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. తోలుత జ్యోతి ప్రజ్వలన, వాసవి మాత పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రసంగిస్తూ దేశానికి స్వతంత్రం రాక ముందు నుంచి నేటి వరకు ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి మేమున్నామని ఆర్యవైశ్యులు అండగా నిలబడుతున్నారని అన్నారు. 2008-09 ప్రపంచ స్థాయిలో ద్రవ్యోల్బణం ఏర్పడినపుడు కేవలం భారతదేశం మాత్రమే పటిష్టంగా ఉందని, అందుకు 0 కారణం ఆర్యవైశ్యులు అని మంత్రి కొనియాడారు. ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా ఆర్యవైశ్యులు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఎఐ) ను వినియోగాన్ని ఉపయోగించుకుని వ్యాపార, వాణిజ్య రంగాలలో మరింత ముందుకు కొనసాగాలని శ్రీదర్ బాబు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, ఎ ఎం ఎల్ బొగ్గారాపు దయానంద్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. యువ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన 50 స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



## 15న శ్రీ మహా శివరాత్రి జాగారణ

### జాగారణ సేవా సమితి అధ్యక్షుడు మాడిశెట్టి సదానంద గుప్తా

హైదరాబాద్,ఫిబ్రవరి 02:వాయిస్ టుడే: శ్రీ మహా శివరాత్రి జాగారణ సేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన రహీంపుర ప్లే గ్రౌండ్స్ లో శ్రీ మహా శివరాత్రి జాగారణ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు సేవా సమితి అధ్యక్షుడు మాడిశెట్టి సదానంద్ గుప్త తెలిపారు. గత 15 సంవత్సరాలుగా జాగారణ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మహా శివరాత్రి జాగారణ ఆహ్వాన పత్రికను సోమవారం శ్రీ శంకర్ హనుమాన్ జీ దేవాలయలయంలో మంగళహాట్ డివిజన్ కార్పొరేటర్ శశికళ కృష్ణ పరమేశ్వరి సింగ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శశికళ కృష్ణ మాట్లాడుతూ మాడిశెట్టి సదానందం గుప్తా 15 సంవత్సరాలుగా జాగారణ వేడుకలు విజయవంతంగా నిర్వహిస్తూ భక్తుల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ పరమేశ్వరి సింగ్, జాగారణ సేవా సమితి అధ్యక్షుడు మాడిశెట్టి సదానందం గుప్తా, ప్రధానకార్యదర్శి ఎస్. రాజన్ కుమార్, పి.రంజిత్ కుమార్, డి.రాజేందర్ సింగ్, డి.శైలేందర్ సింగ్, గోపాల్ సింగ్, యాద శ్రీనివాస్ గుప్తా, జి.గోపాల్ సింగ్, ప్రదీప్ కుమార్, సురేందర్సింగ్, భాగ్య సింగ్, నవీన్ కుమార్, పాండు, సందీప్ గుప్తా, నితిన్ రాజ్, గోవింద్ గుప్తా, మహేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడిగా కామరాజు సతీష్ కుమార్ నియామకం

### పార్టీలకు అతీతంగా 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు అమలు చేయాల్సిందే

### కామరాజు సతీష్ కుమార్ డిమాండ్

హైదరాబాద్, ఫిబ్రవరి 02:వాయిస్ టుడే బీ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ యువత హక్కుల సాధనకు మరో కీలక అడుగు పడింది. జాతీయ బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడిగా కామరాజు సతీష్ కుమార్‌ను నియమిస్తూ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ఆదేశాలు జారీ చేశారు. ఈ నియామకాన్ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గవ్వల భరత్ కుమార్ అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా కామరాజు సతీష్ కుమార్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య కి, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గవ్వల భరత్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కంచిగారి ప్రవీణ్ కుమార్, బీసీ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు అభిలాష్ గౌడ్ సహా తనకు అండగా నిలిచిన బీసీ మిత్రులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. బీసీ సమాజం ఎన్నో ఏళ్లుగా రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా తీవ్ర అన్యాయానికి గురవుతుందని ఆయన పేర్కొన్నారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు పార్టీలకు అతీతంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనే డిమాండ్ కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ పోరాటంలో బీసీ యువత కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని, గ్రామస్థాయి నుంచి గ్రేటర్ హైదరాబాద్ వరకూ సంఘటితంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. బీసీల హక్కుల సాధన, రాజకీయ భాగస్వామ్యం, సామాజిక న్యాయం లక్ష్యంగా జాతీయ బీసీ యువజన సంఘం చేపట్టే కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

వాయిస్ టుడే
జనహితం - మనహితం
హైదరాబాద్
మంగళవారం 3 ఫిబ్రవరి 2026



## రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

జమ్మికుంట ఫిబ్రవరి 2 (వాయిస్ టుడే): రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జమ్మికుంట శాఖ సర్వసభ్య సమావేశం చైర్మన్ దాసరి రాజేశ్వర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఇట్టి సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు దాసరి రాజేశ్వర్ మాట్లాడుతూ జమ్మికుంట శాఖ ఇన్ని రోజులు ఏఐఆర్ఎఫ్ అనుబంధంగా ఉన్నది, కొన్ని అనివార్య కారణాల వల్ల ఆ సంస్థ నుండి విడిపోయి ప్రస్తుతం ఆల్ ఇండియా రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ కు అనుబంధంగా మారుటకు అందరూ సభ్యులు ఆమోదంతో ఈ సంస్థలో చేరడం జరిగిందని తెలిపారు. అనంతరం అధ్యక్షులు దాసరి రాజేశ్వర్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా టీ వెంకటస్వామి, వైస్ ప్రెసిడెంట్ గా ఎండి ఖాజా మొయినుద్దీన్, కార్యదర్శిగా ఎస్ మల్లేశం, సంయుక్త కార్యదర్శులుగా డి సారంగపాణి, ఎస్ రాజయ్య,కోశాధికారిగా టీ విద్యాసాగర్, ఉప కోశాధికారిగా ఎండి ఖాదర్ ఖాన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైల్వే రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సభా స్థలం పరిశీలించిన ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం

చొప్పదండి,ఫిబ్రవరి 02 (వాయిస్ టుడే):ఈ నెల ఫిబ్రవరి 5వ తేదీన చొప్పదండి మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో జరగనున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన సభా వేదికను చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా మేడిపల్లి సత్యం కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనర్ గౌస్ అలాంతో కలిసిపరిశీలించారు.ఈ సందర్భంగా సభా వేదిక వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు అధికారులకు సూచించారు.



## అంతర్జాతీయ పోటీకి అర్హత సాధించిన సిరిసిల్ల అథ్లెట్ కడారి అశోక్ కుమార్

రాజన్న సిరిసిల్ల జిల్లా; ఫిబ్రవరి 02(వాయిస్ టుడే): రాజస్థాన్ రాష్ట్రం అజ్మీర్లో నిర్వహించిన జాతీయ స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ మీట్ లో తెలంగాణ రాజన్న సిరిసిల్లా జిల్లా కి చెందిన కడారి అశోక్ కుమార్ 3 కాంస్య పతకాలు సాధించి అంతర్జాతీయ పోటీ కి అర్హత సాధించారు. 10 కిలోమీటర్ల రేసులో హై జంప్ లో, 5 కిలోమీటర్ల రేసు లో మూడింటి లో కాంస్య పతకం (బ్రాంజ్ మెడల్ ) సాధించి జిల్లా ప్రతిష్టను జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చారు. సురేష్ కుమార్ శర్మ ( రిటైర్డ్. ఐపీఎస్) ఫార్మర్ ఐజి (పిబి పోలీస్) ప్రెసిడెంట్ ఎన్ఎమ్ఏఏ, డిఐజి రాకేష్ జో లు అశోక్ కుమార్ కి పథకాలు అందించారు.ఈ సందర్భంగా గొట్టిముక్కుల శేఖర్, సంగ స్వామి యాదవ్, బూర శ్రీనివాస్ (మహర్షి హై స్కూల్), రహమాన్ (ఆర్ఆర్కే స్టడీ సర్కిల్) లు అశోక్ కుమార్ ని హృదయపూర్వకంగా అభినందించారు.

## చట్టం ముందు అందరూ సమానులే దానికి కెసిఆర్ అతీతుడు కాదు

### జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్



కరీంనగర్,ఫిబ్రవరి 02 (వాయిస్ టుడే):ఫోన్ టాపింగు కేసులో భాగంగా నిన్న సిట్ అధికారులు కేసీఆర్ ను విచారణ చేయడం తెలంగాణ ప్రజలను అవమానించినట్లే అని బిఆర్ఎస్ నేతలు చేసిన వ్యాఖ్యల పట్ల కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ తీవ్రంగా మండిపడ్డారు.డిసిసి కార్యాలయంలో పులి ఆంజనేయులు గౌడ్ పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది,ఈ సందర్భంగా పులి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ దొంగలే దొంగ దొంగ అన్నట్టుగా ఉంది టిఆర్ఎస్ వాళ్ళ పరిస్థితి సిట్ అధికారుల ముందు ఎవరైనా ఒకటే, కెసిఆర్ కు నష్టం జరిగితే తెలంగాణకి నష్టం జరిగినట్ల? కెసిఆర్ ని ప్రశ్నిస్తే తెలంగాణని ప్రశ్నించినట్టా?ప్రజాస్వామ్యబద్ధంగా ఎవరినైనా ప్రశ్నించే హక్కు చట్టానికి ఉంది కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలను ఓర్వలేక మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో లబ్ధి కోసం టిఆర్ఎస్ కుట్ర,ఉక్కిరి బిక్కిరి అవ్వడానికి అదేం సినిమా హాల్ కాదు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ముందు చట్టం ముందు అందరూ సమానులే. కాళేశ్వరంలో జరిగిన అవినీతిని చూసి తెలంగాణ ప్రజానీకం నివ్వరపోయింది.ప్రజా కవి గద్దర్ ప్రొఫెసర్ కోదండరాముVంటి ఉద్యమకారుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసింది మీరు కాదా అన్నారు.

# మున్సిపల్ ఎన్నికలు అయిపోగానే ఇంటి పన్ను పెంపుకు కాంగ్రెస్ ప్లాన్

### 6 గ్యారంటీలను అమలు చేయని కాంగ్రెస్ కు ఎందుకు ఓటేయ్యాలి?

### కేంద్ర మంత్రి బండి సంజయ్



కరీంనగర్, ఫిబ్రవరి 02(వాయిస్ టుడే):రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీలు,కరీంనగర్ కార్పొరేషన్ కు నయాపైసా ఇయ్యలేదని ఏం ముఖంతో ఓట్లు అడుగుతున్నారని కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీని నిలదీశారు. కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ కు ఓటేస్తే డ్రైనేజీలో పడ్డట్లే అని,కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో లేని బీఆర్ఎస్ పైసలు ఎక్కడి నుండి తెస్తుంది అన్నారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అవినీతి,కబ్జాలతో దోచుకుతిన్నరు.పొరపాటున బీఆర్ఎస్ గెలిస్తే,కమీషన్ల కోసం కేంద్ర నిధులను దారి మళ్లిస్తుంది.కరీంనగర్ లో జరిగిన అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే జరిగిందని,నేను పైసలు తీసుకొస్తే, బీఆర్ఎస్ నేతలు సిగ్గు లేకుండా కొబ్బరికాయ కొట్టి మావేనని చెప్పుకున్నారు అన్నారు.కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే మరిన్ని నిధులు తెచ్చే బాధ్యత నాది.కరీంనగర్ కోసం నేను తెచ్చిన నిధుల వివరాలు వెల్లడిస్తానని,అదే కాంగ్రెస్ కానీ, బీఆర్ఎస్ తెచ్చిన నిధులను చూపాలని సవాలు విసిరారు. గంగుల మూట ముల్లె సర్దుకుని కరీంనగర్ వదిలి వెళ్లిపో అన్నారు.మున్సిపల్ ఎన్నికలు అయిపోయిన వెంటనే ఇంటి పన్ను పెంచి ప్రజల నడ్డి విరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దమైందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. ఈ మేరకు ప్రతిపాదనలు కూడా సిద్ధమైందని అన్నారు. 6 గ్యారంటీలతోపాటు మేనిఫెస్టో పేరుతో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ కు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. రెండేళ్లలో మున్సిపాలిటీలు, కరీంనగర్ కార్పొరేషన్ కు నయాపైసా ఇయ్యకుండా ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడగడానికి వస్తున్నారని ప్రశ్నించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అవినీతి, అరాచకాలు, కబ్జాలతో ప్రజలను అరిగోస పెట్టిన బీఆర్ఎస్ నేతలకు ఎందుకు ఓటేయాలని నిలదీశారు. అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో అధికారంలో లేని బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధి కోసం నిధులు ఎక్కడి నుండి తెస్తుందని ప్రశ్నించారు. పొరపాటున బీఆర్ఎస్ కు ఓటేస్తే డ్రైనేజీలో పడ్డట్లేనని చెప్పారు. పొరపాటున బీఆర్ఎస్ గెలిస్తే… కమీషన్ల కోసం కేంద్ర నిధులను దారి మళ్లిస్తుందని అన్నారు. కరీంనగర్ లో జరిగిన అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే స్పష్టం చేశారు. తాను కేంద్రం నుండి నిధులు తీసుకొస్తే. బీఆర్ఎస్ నేతలు సిగ్గు లేకుండా కొబ్బరికాయ కొట్టి ఆ నిధులు తామే తెచ్చామని చెప్పుకుంటున్నారని విమర్శించారు. కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే మరిన్ని నిధులు తెచ్చి కరీంనగర్ ను అన్ని విధాలా అభివృద్ధి చేసే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. కరీంనగర్ కు బండి సంజయ్ నయాపైసా తీసుకువచ్చినట్లు రుజువు చేస్తే … కరీంనగర్ వదిలి వెళ్లిపోతానన్న మాజీ మంత్రి గంగుల కమలాకర్ చేసిన వ్యాఖ్యలను ధీటైన రీతిలో తిప్పికొట్టారు. “ఇదిగో బుక్ లెట్. కరీంనగర్ కోసం నేను తెచ్చిన నిధుల వివరాలన్నీ ఇందులో ఉన్నయ్. 5 లక్షల కాపీలను ప్రింట్ చేసి ఇంటింటికీ పంపిస్తున్నా… ఆ బుక్ లో నేను ఎన్ని నిధులు తెచ్చాను? ఏయే అభివృద్ధి పనులు చేశానో అన్నీ ఉన్నాయి. గంగుల కమలాకర్…ఇచ్చిన మాట ప్రకారం…ఇగ మూట ముల్లె సర్దుకుని కరీంనగర్ వదిలి వెళ్లిపో…”అని వ్యాఖ్యానించారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈరోజు నుండి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ 28, 29, 30, 35, 36 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. తొలుత కిసాన్ నగర్ లో, ఆ తరువాత కాపువాడ మారుతీనగర్ చౌరస్తాలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు. ఈ సభలకు వేలాది మంది ప్రజలు తరలివచ్చారు. వారిని ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడుతూ కరీంనగర్ లో గల్లీగల్లీ తిరిగిన. 10 ఏళ్ల క్రితం కరీంనగర్ ఎట్లా ఉండేది? ఇప్పుడు ఎట్లా ఉందో చూడండి. కేంద్రంలోని మోదీ ప్రభుత్వమే స్మార్ట్ సిటీసహా అనేక రూపాల్లో నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసిన. నీళ్ల కోసం రూ.134 కోట్లు తీసుకొచ్చిన. నిన్నగాక మొన్న కేంద్రం నుండి రూ.50 కోట్లు తీసుకొచ్చిన. ఆ డబ్బులన్నీ కార్పొరేషన్ లో ఉన్నయ్. ఎన్నికలైపోంగనే అభివృద్ధివ పనులకు శ్రీకారం చుడతా. పొరపాటున కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు ఓట్లేస్తే ఆ పైసలన్నీ దారి మళ్లిస్తరు. కమీషన్లు సంపుకుంటున్నారు. వడ్డించేటోడు మనోడైతే అఖరి బంతిలో ఉన్న అన్నీ వడ్డిస్తరు. అట్లాగే నిధులు ఇచ్చేది, తెచ్చేది బీజేపీయే కాబట్టి బీజేపీకి మేయర్ పీఠాన్ని అప్పగిస్తే కార్పొరేటర్లందరితో కలిసి మోదీ వద్దకు వెళతా. మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తా.నేను మొదటి నుండి కరీంనగర్ ప్రజల కోసం పోరాడిన. అనేక సార్లు జైలుకు పోయిన. మీ దయవల్ల ఎంపీగా గెలిచినంక పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చిన. మున్సిపల్ ఎన్నికల్లో ఈసారి కరీంనగర్ కార్పొరేషన్ ను బీజేపీకి అప్పగిస్తే.ఇంకా నిధులిస్తానని ప్రధాని మోదీ చెప్పారు. మోదీ మాటను మీ ముందుంచుతున్నా.ఇగ బీఆర్ఎస్ విషయానికొస్తే… పదేళ్ల పాలనలో ఏం ఒరగబెట్టారు? అవినీతి, అక్రమాలు, కబ్జాలు చేసి పేదల ఉసురు పోసుకున్నరు. కబ్జాలకు పాల్పడి జైలుకు పోయినోళ్లలో సగం మందికి బీఆర్ఎస్ లో టిక్కెట్లు ఇచ్చారు. వాళ్లకు ఓట్లేసే ఇగ మీ జాగాలతోపాటు పుస్తెల తాడు కూడా గుంజుకుపోతారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ అడ్డగోలుగా మాట్లాడుతున్నరు. నేను నయాపైసా తీసుకురాలేదని అబద్దాలాడుతున్నరు. ఇదిగో బుక్ లెట్. నేను కరీంనగర్ కోసం ఎన్ని నిధులు తెచ్చాను, ఏయే అభివృద్ధి పనులు చేశానో వివరాలన్నీ ఈ బుక్ లెట్ రూపొందించిన. 5 లక్షల పుస్తకాలను ప్రింట్ చేసి ఇంటింటికీ పంపుతున్నా. వందల కోట్ల రూపాయల నిధుల వివరాలన్నీ అందులో ఉన్నయ్.గంగుల కమలాకర్ ఇగ నువ్వు మూట ముల్లె సర్దుకుని వెళ్లిపోతావా?వెళ్లిపో మాజీ ఎంపీ వినోద్ కుమార్ ఎన్నికలప్పుడు తప్ప ఎన్నడూ కన్పించలే. ప్రజలు ఆయనను ఎన్నడో మర్చిపోయారు. ఆయన మాటలను ఎవరు పట్టించుకుంటారు? కేంద్రంలో, అధికారంలో లేని బీఆర్ఎస్ కు ఓట్లేసి ప్రయోజనం ఏమిటి? బీఆర్ఎస్ కు ఓట్లేస్తే డ్రైనేజీలో వేసినట్లే. పొరపాటున బీఆర్ఎస్ ను గెలిపిస్తే కేంద్రం ఇచ్చిన పైసలను దారి మళ్లించి కమీషన్లు దొబ్బుకుంటారే తప్ప చేసేదేమీ లేదు. ఇగ కాంగ్రెస్ విషయానికొస్తేమున్సిపల్ ఎన్నికలు అయిపోయిన వెంటనే ఇంటి పన్ను పెంచి ప్రజల నడ్డి విరిచేందుకు కాంగ్రెస్ సిద్దమైంది. ఈ మేరకు ప్రతిపాదనలు కూడా సిద్ధం చేశారు. 6 గ్యారంటీలతో పాటు మేనిఫెస్టో పేరుతో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ కు ఎందుకు ఓటేయాలి? మహిళలకు నెలనెలా రూ.2500లు ఇచ్చారా? స్కూటీలు, తులం బంగారం ఇచ్చారా? అవ్వాతాతలకు రూ.4 వేల పెన్షన్ ఇచ్చారా? నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలిచ్చారా?అసలు ఎందుకు ఓటేయాలి? నన్ను కోసినా రాష్ట్ర ప్రభుత్వం వద్ద నయాపైసా లేదని సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డే చెబుతున్నడు.ఇగ యాడనుండి తెచ్చి కరీంనగర్ ను అభివృద్ధి చేస్తారో చెప్పాలి.కరీంనగర్ కార్పొరేషన్ కు నయాపైసా ఇయ్యకుండా ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడగడానికి వస్తున్నారు?ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నేతలను 6 గ్యారంటీలపై నిలదీయండి.నిధులు ఎక్కడి తెచ్చి అభివృద్ధి చేస్తారో చెప్పాలని అడగండి.బీజేపీ అభ్యర్థుల మీద అవినీతి ఆరోపణలు లేవు.కబ్జాల చరిత్ర లేదు. దేశం కోసం,సమాజం కోసం,ధర్మం కోసం,కరీంనగర్ కోసం నిరంతరం కష్టపడుతున్నరు.కాషాయ జెండా పట్టి జై శ్రీరాం అంటూ మీ సమస్యల కోసం కొట్లాడుతున్నరు.లాఠీ దెబ్బలు తిన్నరు. జైలుకు పోయారు. నన్ను ఎంపీగా గెలిపించేందుకు ఇంటింటికీ తిరిగి ఓట్లు వేయించారు. ఇయాళ వాళ్ల కోసం మీ వద్దకు వచ్చిన వాళ్లను గెలిపించండి.తాగి పాలనను గాలికొదిలేసి ఫాంహౌజ్ లో పడుకున్న కేసీఆర్ నే పోరాటాలు చేసి గల్లాపట్టి బయటకు వచ్చేలా చేసిన.అఫ్టాల్ కాంగ్రెస్ ఎంత? 3 రాష్ట్రాలకే పరిమితమైన పార్టీ. 2028లో తెలంగాణలో కాంగ్రెస్ ను ఓడించి బీజేపీ అధికారంలోకి రాబోతోంది.కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లోనూ ఒక్క అవకాశం బీజేపీకి ఇవ్వండి. కేంద్రం నుండి ఇంకా నిధులు తీసుకొస్తా. నిజాయితీగా పనిచేస్తానని హామీ ఇస్తున్నా. అన్నారు.

## ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించాలి

### ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



అల్గునూరు, ఫిబ్రవరి 02 (వాయిస్ టుడే): ప్రజా సంక్షేమం లక్ష్యంగా, అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని 8వ డివిజన్ లో కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి తరఫున ఆయన ఎన్నిక ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి పలకరించారు.ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పాటుపడుతున్నదని చెప్పారు. గత పాలకులు అభివృద్ధిని విస్మరిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి ఏమిటో చేసి చూపించిందన్నారు.అభివృద్ధి కాంగ్రెస్ పాలనలోనే సాధ్యమన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనే గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గోపు మల్లారెడ్డి గురించి తెలియని వారు ఈ డివిజన్ లో ఉండరని, మల్లారెడ్డిని గెలిపిస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందన్నారు.ఈ ప్రచారంలో 8వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తమ్మనవేణి రమేశ్ యాదవ్,మాజీ డివిజన్ కార్పొరేటర్ సల్ల రవీందర్, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## నిత్యం సాధన చేయాలి... విజయం సాధించాలి

**టైమ్ టేబుల్ ప్రకారం చదవాలి... రైటింగ్ ప్రాక్టీస్ చేయాలి.**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్.**

**ఎస్సీ సంక్షేమ శాఖ హాస్టళ్లలో 10 వ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షల ప్రేరణ, అవగాహన తరగతులు ప్రారంభం**

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి -02 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా లో పదో తరగతి వార్షిక పరీక్షల నేపథ్యం లో విద్యార్థులు అన్ని సబ్జెక్టుల పై నిత్యం సాధన చేయాలని.. విజయం సాధించా లని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. ఎస్సీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో ఎస్సీ సంక్షేమ శాఖ హాస్టళ్లలోని పదో తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలకు ప్రేరణ, అవగాహన తరగతుల కార్యక్రమాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సుందరయ్య నగర్ లోని ఎస్సీ సంక్షేమ హాస్టల్ లో సోమవారం ఏర్పాటు చేయగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం విద్యార్థులతో ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి కీలకమని స్పష్టం చేశారు. ఇప్పుడు వచ్చిన మార్కులు భవిష్యత్తు చదువులకు ఎంతో ఉపయోగపడు తాయని వివరించారు. మూడు విషయాలపై విద్యార్థులు దృష్టి సారించాలని సూచించారు. అన్ని పరీక్షలకు సంబంధించిన టైమ్ టేబుల్ సిద్ధం చేసుకోవాలని, ఏ రోజు ఏ సబ్జెక్ట్ చదవాలో ముందే రాసుకోవాలని, దానికి అనుగుణంగా అన్ని సబ్జెక్టులు చదవడం, రాయడం పూర్తి చేయాలని తెలిపారు. గత ప్రశ్నాపత్రాలు కూడా సాధన చేయాలని పేర్కొన్నారు. ప్రతి రోజూ స్టడీ హవర్ తో పాటుగా సెల్ఫ్ స్టడీ రోజు 3 నుంచి 4 గంటలపాటు చేయాలని సూచించారు. రైటింగ్ కూడా సాధన చేయాలని, వార్షిక పరీక్షల సమయానికి అనుగుణంగా ఇప్పుడు అదే సమయంలో అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాసేలా సాధన చేయాలని పేర్కొన్నారు. ఇప్పటి మార్కులు మీరు తర్వాత చదివే ఉన్నత తరగతులకు ఎంతో కీలకమని స్పష్టం చేశారు. విద్యార్థులందరూ రానున్న పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థు లు ఏ నేపథ్యం నుంచి వచ్చినా ఇప్పుడు ఇష్టపడి సాధన చేయడం. అన్ని సబ్జెక్టుల్లో రాణించడం తో వారికి భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థి వివిధ ఉద్యోగాలు వృత్తుల్లో స్థిరపడాలని, ఉన్నత స్థానాల్లో నిలవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, తహసీల్దార్ మహేష్ కుమార్, ఏఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్, ఉపాధ్యాయు లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి వినతుల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలి

## - హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన వినతులను నిర్ణీత గడువులో పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ శబరీష్ ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి,జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్‌తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. వివిధ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ప్రజలు వినతి పత్రాలు సమర్పించి తమ సమస్యలను వివరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ,హౌజింగ్, విద్యుత్,పౌర సరఫరాలు,వైద్య ఆరోగ్యం,మహిళా శిశు సంక్షేమం తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 91 వినతులు అందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖలు సీరియస్‌గా పరిగణించి పక్షం రోజుల్లోగా తీసుకున్న చర్యలపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్‌ను ఆదేశించారు. పరిష్కరించిన ప్రతి దరఖాస్తుకు సంబంధించిన పూర్తి వివరాలను డీఆర్ఓకు అందజేయాలని అధికారులను సూచించారు. పదో తరగతి,ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని ఉన్నత పాఠశాలలు,ప్రభుత్వ జూనియర్ కళాశాలలు,హాస్టల్స్‌ను సందర్శించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించాలని ఆదేశించారు. ప్రత్యేక శిక్షణ తరగతుల నిర్వహణ,విద్యార్థుల హాజరు,ఉపాధ్యాయులు--అధ్యాపకుల పనితీరు తదితర అంశాలపై నివేదిక సమర్పించాలని తెలిపారు. అలాగే హాస్టల్స్‌లో ఏర్పాటు చేసిన ఫిర్యాదు పెట్టెలను పరిశీలించి అందులో వచ్చిన ఫిర్యాదులను నమోదు చేసి సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. హాస్టల్స్‌లో శుద్ధమైన తాగునీరు,నాణ్యమైన ఆహారం,తాజా కూరగాయలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్టూడెంట్ వెల్నెస్ కార్యక్రమం అమలుపై ప్రత్యేక దృష్టి సారించి 8వ తరగతి నుండి 12వ తరగతి వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాలపై సమగ్ర సమీక్ష నిర్వహించాలని తెలిపారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఆర్టీఐ ఫిర్యాదుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ సంబంధిత శాఖల పీఐఓలతో డీఆర్ఓ ప్రత్యేక సమీక్ష నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్,డీఆర్డీవో మేన శ్రీను,వివిధ శాఖల జిల్లా అధికారులు,తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మండల కాంగ్రెస్ నాయకులు

ముస్తాబాద్, ఫిబ్రవరి 2 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభి షేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.బిఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా చిల్లర పనులు మానుకోవాలి. ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా నిర్వహిస్తున్న విచారణ ను మీ కుట్టిల ప్రయత్నాలతో అడ్డుకోవాలని చూడద్దు అని హితో పలికారు.గత మీ ప్రభుత్వం హయాంలో జరిగిన ఒక్కో అరాచకం ఒక్కో అవినీతి బయటకి వస్తున్న కొద్ది మీలో భయం ఏర్పడి ఎలాగైనా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని బదనాశీ చేయాలని ఈ రకమైన చర్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఫోన్ టాపింగ్ తో ఎన్నో కుటుంబాల జీవితాల్లో చిచ్చు లు పెట్టి ఎందరో ఉన్నత వ్యక్తుల జీవితాలతో చెలగాట మాడిన మీరు మాట్లాడుతున్నారా. వ్యాపారులను బెదిరించి పార్టీ ఫండ్ కింద డబ్బులు వసూలు చేసింది నిజం కాదా. ప్రతిపక్ష నాయకుల ప్రతిపక్ష నాయకుల ఫోన్లు టాపింగ్ చేసి రహస్యాలను విన్నది నిజం కాదా. ఇట్లాంటి పనులన్నీ చేసి మళ్లీ ప్రజా ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారా సిగ్గు లేకుండా అని మండిపడ్డారు. ఖబడ్దార్ బిఆర్ఎస్ నాయకుల్లా రా ప్రజలతో మమేకమై సంక్షేమ పథకాలన్నీ గడప గడప కు చేరుస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారినీ గాని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ లు ఉపసర్పంచ్ లు జిల్లా నాయకులు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు మండల నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు NSUI నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిరిసేడు పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ క్రీడలు



ఇల్లందకుంట ఫిబ్రవరి 2 (వాయిస్ టుడే) : ఇల్లందకుంట మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు సోమవారం సిరిసేడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని తహశీల్దార్ భాస్కర్, ఎంపీడీవో రాజేశ్వర్ రావు, మండల విద్యాధికారి రాములు నాయక్, ప్రారంభించారు.. గ్రామీణ ప్రాంతా యువతి యువకుల క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడం కోసమే సీఎం కప్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులకు నియోజకవర్గస్థాయిలో క్రీడలు ఉంటాయని తెలిపారు. యువత ఇతర వ్యాపకాలను పక్కనపెట్టి క్రీడల వైపు ఆసక్తి చూపాలని దీంతో దేహదారుఢ్యం పెరగడంతో పాటు మానసికంగా శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. సీఎం కప్ క్రీడలలో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ బాలబాలికలకు పోటీలు నిర్వహించారు.. వాలీబాల్ లో మొదటి విజేతగా ఇల్లంతకుంట ద్వితీయ స్థానంలో సిరిసేడు జట్టు నిలిచిందని, ఖో ఖో లో సిరిసేడు జట్టు మొదటి విజేతగా, ఇల్లంతకుంట ద్వితీయ స్థానంలో, కబడ్డీలో ఇల్లందకుంట మొదటి స్థానం, మల్యాల ద్వితీయ స్థానంలో విజేతలుగా నిలిచినట్లు తెలిపారు. విజేతలకు ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్,తహశీల్దార్ భాస్కర్, ఎంపీడీవో రాజేశ్వర్ రావు, మండల విద్యాధికారి రాములు నాయక్, సిరిసేడు సర్పంచ్ రేనుకుంట్ల శ్యామల-కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్, ఎస్ సి జి ఎఫ్ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేసినట్లు తెలిపారు.

# విద్యారంగానికి సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న కేంద్ర ప్రభుత్వం

## -ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి



హన్మకొండ ( వాయిస్ టుడే ) ఫిబ్రవరి 02 : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026--27 కేంద్ర బడ్జెట్ లో విద్యారంగానికి కేటాయించిన నిధులు తీవ్ర నిరాశకు గురిచేశాయనీ ఏ ఐ ఎఫ్ డి రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి అన్నారు. దేశ భవిష్యత్తును నిర్ణయించే విద్యను నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరోసారి నిర్లక్ష్యం చేసింది. విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిన కేంద్ర బడ్జెట్ ను ఆమె తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆమె సోమవారం పత్రిక ప్రకటన విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి మాట్లాడుతూ.... కేంద్ర బడ్జెట్ మొత్తం సుమారు ?53.5 లక్షల కోట్లు కాగా, విద్యారంగానికి కేటాయించిన మొత్తం కేవలం ?1.39 లక్షల కోట్లు మాత్రమే, అంటే మొత్తం బడ్జెట్‌లో సుమారు 2.6% మాత్రమే. ఇది ప్రపంచంలో అత్యధికంగా ఉన్న యువత, విద్యార్థులు గల దేశానికి పూర్తిగా సరిపోని, బాధ్యతారాహిత్యపు కేటాయింపులు ఇవి.

కేంద్ర బడ్జెట్ లో కనీసం 10%, జిడిపిలో 6శాతం నిధులు కేటాయించాలని అనేక సంవత్సరాలుగా విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నా కూడా ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం సిగ్గు చేటనీ స్వయంగా కేంద్ర ప్రభుత్వమే తీసుకొచ్చిన విద్యార్థి వ్యతిరేక జాతీయ విద్యా విధానం (ఎన్ ఈ పి 2020) ప్రకారం విద్యపై జిడిపిలో కనీసం 6% ఖర్చు చేస్తామని చెప్పారు.వారు చెప్పిన దాని ప్రకారం అయినా నిధుల కేటాయింపు లేదు. అంటే విధాన ప్రకటనలు ఒకవైపు, నిధుల కేటాయింపులు మరోలా ఉండడం ప్రభుత్వ ద్వంద్వ వైఖరిని స్పష్టంగా చూపిస్తోంది.

ప్రభుత్వ పాఠశాలలు, గ్రామీణ విద్య, లక్షల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల నియామకాలు, స్కాలర్‌షిప్‌లు వంటి మౌలిక అవసరాలపై తగిన నిధులు కేటాయించలేదు. ఐఐటి, కేంద్ర విశ్వవిద్యాలయాల్లో చదువుకునే విద్యార్థులకు ఫీజులను నియంత్రించలేదు. స్కాలర్ షిప్స్ పెంచలేదు. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు తీసుకొచ్చి విద్యార్థులపై ఆర్థిక భారాన్ని పెంచుతున్నారు.దీనివల్ల పేద, దళిత, ఆదివాసి, వెనుకబడిన విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతారు.

ఏఐ, స్కిల్ డెవలప్‌మెంట్, కంటెంట్ క్రియేషన్ వంటి మార్కెట్ ఆధారిత రంగాలపై మాత్రమే దృష్టి పెట్టడం వల్ల విద్యలో అసమానతలు మరింత పెరిగే ప్రమాదం ఉంది. ఎస్సీ ఎస్టీ ఓబీసీ, మైనారిటీ మరియు పేద విద్యార్థుల కోసం ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫెలోషిప్‌లను పెంచకపోగా కోతల విధిస్తున్నారు. ఇది సామాజిక న్యాయంపై నేరుగా దాడి చేయడమే. ఉన్నత విద్యలో ఫీజుల నియంత్రణపై ఎలాంటి హామీ లేకపోవడం విద్యను హక్కుగా కాకుండా సరుకుగా మార్చే ప్రయత్నాన్ని దూకుడుగా ముందుకు తీసుకొస్తుంది. విద్య అనేది కార్పొరేట్ అవసరాలకు మాత్రమే సేవ చేసే సాధనం కాదు. అది సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యాన్ని బలపరిచే మూలాధారం. కానీ ఈ బడ్జెట్ ఆ దిశగా కాకుండా విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణకు దారితీసే విధంగా ఉంది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రానికి రావలసిన సైనిక్, నవోదయ స్కూల్స్, ఐఐఎం, ఐఐటి, సెంట్రల్ యూనివర్సిటీల ఏర్పాటుపై కనీస ప్రకటన లేకపోవడం తెలంగాణ విద్యార్థి లోకాన్ని మోసం చేయడమేనని. ఈ కింది ప్రతిపాదనలకు ఆధారంగా బడ్జెట్ ను సవరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.




## ఆశీర్వదిస్తే 11వ వార్డును అభివృద్ధి చేసి చూపిస్తా..

### – బీఆర్ఎస్ 11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కర్నే నాగరాజు

తొర్రూర్ ఫిబ్రవరి 2 (వాయిస్ టుడే): మున్సిపల్ ఎన్నికల్లో ఆశీర్వదిస్తే 11వ వార్డును అభివృద్ధి జరుగుతుందని బీఆర్ఎస్ 11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కర్నే నాగరాజు అన్నారు. బీఆర్ఎస్ 11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మద్దతు దారులతో కలిసి సోమవారం 11వ వార్డులో ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. మున్సిపాలిటీలోని 11వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాడని అన్నారు. నిత్యం ప్రజల్లో ఉండి పనిచేసే తమకు వార్డు ప్రజల మద్దతు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఓట్ల కోసమే వచ్చే ఆ నాయకుల మాటలు నమ్మొద్దు అన్నారు. తనకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కర్నే సోమయ్య, తీగల దయాకర్, నాయకులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఆశీర్వదిస్తే 10వ వార్డును అభివృద్ధి చేసి చూపిస్తా

### – బీఆర్ఎస్ 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి రుద్రోజు విజయ్ భాస్కర్

తొర్రూర్ ఫిబ్రవరి 2 (వాయిస్ టుడే): మున్సిపల్ ఎన్నికల్లో ఆశీర్వదిస్తే 10వ వార్డును అభివృద్ధి జరుగుతుందని బీఆర్ఎస్ 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి రుద్రోజు విజయ్ భాస్కర్ అన్నారు. బీఆర్ఎస్ 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మద్దతు దారులతో కలిసి సోమవారం 10వ వార్డులో ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. మున్సిపాలిటీలోని 10వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాడని అన్నారు. నిత్యం ప్రజల్లో ఉండి పనిచేసే తమకు వార్డు ప్రజల మద్దతు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఓట్ల కోసమే వచ్చే ఆ నాయకుల మాటలు నమ్మొద్దు అన్నారు. తనకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వార్డుఅధ్యక్షులు పసుమర్తి సీతారాములు, శ్రీకాంత్ గౌడ్, నాయకులు స్వామి గౌడ్, దొంగరి ఉపేందర్, ప్రవీణ్, భారీగా వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు: జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే



రాజన్న సిరిసిల్ల జిల్లా; జనవరి 2 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లాలో శాంతి భద్రతల ను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల పాటు రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తం గా పోలీసు యాక్ట్ అమలు లో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించ రాదాని, నిబంధనలకు విరుద్దిదంగా డి.జే వినియోగించారాదని తెలిపారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు. కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.



## పలువురి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా; ఫిబ్రవరి 2 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం రుద్రావరం గ్రామానికి చెందిన అర్బన్ మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బొమ్మ తిరుపతి నానమ్మ బొమ్మ ముత్తమ్మ మరియు ఊరడి రాములు మరణించగా విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. స్థానిక నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.



## విశ్వవేదికలపై రాణించేలా తెలంగాణ క్రీడాకారులకు తర్ఫీదు

### సీఎం కప్ పోటీల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

మానకొండూర్, ఫిబ్రవరి 02 (వాయిస్ టుడే):క్రీడలకు సంబం ధించిన ఒలంపిక్ వంటి విశ్వవేదికలపై తెలంగాణ క్రీడాకారులు రాణించేలా వారిని తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ సంకల్పమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వెల్లడించారు. శంకరపట్నం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఒలంపిక్స్‌లో భారత ఆటగాళ్లు ఆశించిన స్థాయిలో రాణించలేక పతకాల సాధనలో వెనుకబడిపోతున్నారని, ఈ కారణంగా విశ్వవేదికలపై అవమానకర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తున్నదన్నారు. ఈ కారణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ,అంతర్జాతీయ స్థాయిల్లో రాణించేలా తెలంగాణ క్రీడాకారులకు తర్ఫీదు ఇప్పించేందుకు పూనుకొన్నారని చెప్పారు. ఒలంపిక్స్ లో పతకాలను సాధించడమే లక్ష్యంగా పెట్టుకోవడమే కాకుండా ఆ దిశగా ముందడుగు వేసిందన్నారు. అందులో భాగంగానే ఇప్పటికే స్పోర్ట్స్ యూనివర్సిటిని నెలకొల్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. భవిష్యత్ లో దేశానికి అత్యుత్తమ క్రీడాకారులను తెలంగాణ రాష్ట్రం నుంచి అందించాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. క్రీడా పాలసీలో భాగంగానే ప్రభుత్వం విద్యార్థి దశ నుంచే క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వివిధ కార్యక్రమాలుచేపడుతున్నదని,అందులో భాగంగానే సీఎం కప్ పోటీలను వివిధ స్థాయిల్లో నిర్వహిస్తున్నదని ఆయన చెప్పారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు క్రీడలపట్ల ఆసక్తిని పెంపొందించేలా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులతోపాటు గురువులపై ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి,శంకరపట్నం ఎంపిడీవో కృష్ణ ప్రసాద్,తహశీల్దార్ సురేఖాదేవి,ఎస్ఐ శేఖర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బస్వయ్యగౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి,పార్టీ నాయకులు గట్టు తిరుపతి,ఉప్పుగళ్ల మల్లారెడ్డి,జంపయ్య,గొట్టె మధు, జనగామరాజయ్య ఉపాధ్యాయులు, యువకులు పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసూతి శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలి

చొప్పదండి, ఫిబ్రవరి 02 (వాయిస్ టుడే):జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ మరియు పిఓ ఎంహెచ్ఎన్ డాక్టర్ సన జవేరియా, డిపిఓ హెచ్ఎం స్వామితో కలిసి చొప్పదండి మరియు గుమ్లాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్శనలో హాజరు రిజిస్టర్,అవుట్ పేషెంట్ రిజిస్టరు,ఎన్ సి డి రిజిస్టర్, ఫార్మసీ స్టోర్స్ ,పిల్లల వ్యాధి నిరోధక టీకాలు నిల్వ ఉంచే ఐఎల్ఆర్ ను దాని రోజువారి టెంపరేచర్ రికార్డుల నమోదును పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ చెకప్ కోసం వచ్చిన గర్భవతులను వారి యొక్క ఎంసిపి కార్డులను పరిశీలించి వారి ఆరోగ్యం మరియు వారికి అందుతున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. చికిత్స కోసం వచ్చిన అవుట్ పేషంట్లను పలకరిస్తూ వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.స్టాఫ్ ను ఉద్దేశించి మాట్లాడుతూ పీహెచ్సీ డెలివరీలను పెంచేలా చేయాలన్నారు. గర్భవతుల చెకప్స్ ,అభా కార్డుల క్రియేషన్ సంఖ్యను పెంచాలన్నారు 13o వయస్సు గల వారందరికీ ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపులలో స్క్రీనింగ్ చేసిన అందరిని రీస్క్రీనింగ్ చేస్తూ ఫాలోఅప్ చేయాలన్నారు. ప్రసూతి గది పరిశుభ్రతలను పరిశీలించి అందులో ఉండాల్సిన ప్రోటోకాల్ చార్టులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పిఓ ఏం హెచ్ ఎన్ డాక్టర్ సన జవేరియా, డిపిఓ ఎన్ హెచ్ ఎం స్వామి,చొప్పదండి, గుమ్లాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డాక్టర్ శ్రీ కీర్తన,డాక్టర్ అరుణ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## మహాశివరాత్రి జాతర ఆహ్వాన వాల్ పోస్టర్ల ప్రారంభం

వేములవాడ. ఫిబ్రవరి 02 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం మరియు అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో రాబోయే మహాశివరాత్రి జాతర సందర్భం గా ఆహ్వాన వాల్ పోస్టర్లను తెలంగాణ వ్యాప్తంగా అతికించేందుకు ఏర్పాట్లు చేపట్టారు. ఫిబ్రవరి 14, 15, 16 తేదీలలో జరగనున్న మహాశివరాత్రి జాతరకు సంబంధించి తొలి వాల్ పోస్టర్‌ను ఆలయ పర్యవేక్షకులు జి. శ్రీనివాస్ శర్మ ప్రారంభించారు. ఈ జాతరకు రాష్ట్రం నలు మూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలిరానున్న నేపథ్యంలో, జాతర వివరాలు భక్తులకు తెలియ జేసేందుకు వాల్ పోస్టర్ల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆలయ వర్గాలు తెలిపారు.

# కరీంనగర్ నగర మేయర్ పీఠం కైవసం చేసుకుందాం

### మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్



కరీంనగర్, ఫిబ్రవరి 02(వాయిస్ టుడే): త్వరలో జరుగనున్న నగరపాలక సంస్థ ఎన్నికల సందర్భంగా జిల్లా కేంద్రంలోని శ్వేత హోటల్లో బిఆర్ఎస్ పార్టీ 66 డివిజన్లకి సంబంధించిన ఇన్చార్జులను నియమించి వారితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తో పాటు,మాజీ ఎంపీ బోయిన్పల్లి వినోద్ కుమార్ లు హాజరై డివిజన్ ఇన్చార్జిలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్‌లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కరీంనగర్‌కు ఈ రెండేళ్ల కాలంలో రెండు రూపాయలు కూడా తీసుకురాలేదని రాబోవు మూడేళ్లలో వారు ఏమీ అభివృద్ధి చేస్తారని ప్రజల్లో ఒక చైతన్యం వచ్చిందని ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారనీ తెలిపారు.

టిఆర్ఎస్ పార్టీ ద్వారానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని పదేళ్లపాటు దేశంలోనే తెలంగాణను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లిందని.. రాబోవు రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని.. ప్రస్తుత తరుణంలో ప్రజల్లో ఒక నమ్మకం ఏర్పడిందన్నారు. టిఆర్ఎస్ పార్టీ హయాంలో కరీంనగర్ చరిత్రలోనే ఎవరితో పొత్తు లేకుండా మేయర్ పీఠం టిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా ఏ పార్టీతో పొత్తు లేకుండా మేయర్ పీఠం కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలోనే కరీంనగర్ నగరంలో 90 శాతం రోడ్లు కంప్లీట్ చేసామన్నారు. అదేవిధంగా ఎన్నో ప్రాజెక్టులను కరీంనగర్కు తీసుకువచ్చామని. వాటన్నింటినీ గుర్తించి ప్రజలు బిఆర్ ఎస్ పార్టీకి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఉత్తర తెలంగాణలోనే కరీంనగర్ కు ఒక చరిత్ర ఉందని. ఇక్కడినుండే కెసిఆర్ ఉద్యమం మొదలుపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని కరీంనగర్లో విజయం సాధిస్తే రాష్ట్రరాజకీయాల్లో దాని ప్రభావం చూపుతుందన్నారు. ప్రతి ఒక్క డివిజన్ ఇంచార్జి కష్టపడి పని చేయాలని సూచించారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వచ్చి వెళ్లారని.. పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు తోడుగా ఉన్న వారిని పార్టీ ఎప్పుడూ కడుపులో పెట్టుకొని చూసుకుంటుందన్నారు. అందరం కష్టపడి కరీంనగర్ నగర మేయర్ పీఠం కైవసం చేసుకుందామని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ఇప్పటికే 60 మందికి బీఫామ్ ఇచ్చామని తెలిపారు. ఒక్కో డివిజన్లో ఒక్కరే పోటీలో ఉండే విధంగా. చూసామని.. అందరూ కలిసికట్టుగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నార న్నారు. కానీ ప్రతి ప్రతిపక్ష పార్టీల్లో బి ఫామ్ ఎవరికి ఇస్తారో తెలియక కొట్లాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ నరదాసు లక్ష్మణరావు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు, నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

## కుంసర గ్రామానికి మహిళా సమాఖ్య భవనానికి మంజూరు పత్రాన్ని అందజేసిన ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 2: ఎస్.ఎస్. ఫ్యాక్టరీ నందు భైంసా మండలంలోని కుంసర గ్రామనికి సంబంధించి 10 లక్షల నిధులతో (వి ఓబిల్డింగ్) మహిళా సమాఖ్య సంఘ భవన నిర్మాణానికి సంబంధిచిన మంజూరు పత్రాన్ని గౌరవ ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళల అభ్యున్నతే దేశాభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలపడినప్పుడే సమాజం ముందుకు సాగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పలు పథకాలను వివరిస్తూ, ప్రతి మహిళకు బ్యాంకు ఖాతా కల్పించి ఆర్థిక స్వావలంబనకు బాటలు వేసిందని అన్నారు. అలాగే స్వయం ఉపాధి చేసుకునే మహిళలకు తక్కువ వడ్డీతో రుణాలు అందిస్తూ, స్వంతంగా నిలబడే అవకాశాలు కల్పిస్తోందని తెలిపారు.

మహిళలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి సాధించాలని, మహిళా సమాఖ్య సంఘాల ద్వారా ఐక్యతతో పనిచేస్తూ స్వయం ఉపాధి మార్గాలను విస్తరించాలని ఆయన పిలుపునిచ్చారు. వారితో పాటు సర్పంచ్ గంగాధర్ పటేల్ భైంసా మండల మాజీ జడ్పీటీసీ సోలెంకె భీమ్ రావు , మరియు గ్రామ సమైక్య సంఘ సభ్యులు ఉన్నారు.




## ముజిగ మల్లన్న జాతరలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బెల్లంతో ఎమ్మెల్యే తులా బారం

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 2: నిర్మల్ జిల్లాలో ప్రసిద్ధి గాంచిన ముజిగ మల్లన్న జాతరకు గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా సాంప్రదాయంగా బెల్లంతో తుల బారం చేశారు జాతరకు విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తో అభిమానులు ఫోటోలు దిగారు. వీరి వెంట నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జి రాంకిషన్ రెడ్డి, బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ యువ నాయకులు అనిల్ యాదవ్ తో పాటు నిర్మల్ బోథ్ నియోజకవర్గ నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### ఎస్ఐఆర్ సర్వేను పూర్తి చేయడంపై అధికారులకు దిశా నిర్దేశం




హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్(స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) సర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేసే విధంగా జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అధికారులతో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పూర్తిచేయడంలో అనుసరించాల్సిన వివిధ అంశాలను గురించి జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. 2002 ఓటర్ల జాబితాను 2025 ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ చేస్తూ క్షేత్రస్థాయిలో ఎస్ఐఆర్ సర్వే జరుగుతున్న తీరును అధికారులు, తహసిల్దార్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని రెండు నియోజకవర్గాలలో ఒకటైన వరంగల్ పశ్చిమలో ఎస్ఐఆర్ సర్వే ప్రక్రియ పూర్తి చేయడంపై అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఎస్ఐఆర్ సర్వే ప్రక్రియ తక్కువగా ఉన్న 20 పోలింగ్ కేంద్రాల పరిధిలో బి.ఎల్.వో లు త్వరగా మ్యాపింగ్ పూర్తి చేసేందుకు వెరిఫికేషన్ అధికారులను నియమించినట్లు తెలిపారు. ఎస్ఐఆర్ సర్వే మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు వెరిఫికేషన్ అధికారులుగా జిల్లా అధికారులను నియమించినట్లు తెలిపారు. సర్వే పురోగతి సాధించే విధంగా ఆర్డిఓ రాథోడ్ రమేష్,తహసిల్దార్ రవీందర్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. ఎస్ఐఆర్ సర్వేలో భాగంగా పోలింగ్ కేంద్రాల వారిగా ఇంటింటా ఓటర్ల జాబితా పరిశీలన చేయాలని,మ్యాపింగ్ త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా నేరుగా బిఎల్ఓ లతో మాట్లాడడానికి ఓటర్లు తమకు కలిగిన సందేహాలను నివృత్తి చేసుకోవడానికి ఎలక్షన్ కమిషన్ నూతనంగా బుక్ ఎ కాల్ విత్ బిఎల్వో అనే నా మాడ్యూలను ప్రవేశపెట్టింది. 1950 టోల్ ఫ్రీ నెంబర్ లేదా వఎఅఅవ్.వఎఅ.స్రశీజ. ఱఅ లేదా జుజ×చీజు ాూ్రా ను సంప్రదించ వచ్చునని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి,డిఆర్ఓ వై.వి.గణేష్,హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్,డి.ఆర్.డి.ఓ మేన శ్రీను,వివిధ శాఖల జిల్లా అధికారులు,తహసీల్దారులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం

## జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 2: జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ కార్యాలయం, భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్ ప్రాక్టికల్ పరీక్షలు సోమవారం నుండి జిల్లా వ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. జిల్లాలో ఏర్పాటు చేసిన వివిధ పరీక్షా కేంద్రాలలో ప్రాక్టికల్ పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా, క్రమశిక్షణతో నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రాక్టికల్ పరీక్షలలో ఉదయం సెషన్‌లో జనరల్ కోర్స్‌లో 974 మంది విద్యార్థులకు గాను 948 మంది హాజరుకాగా 26 మంది గైర్హాజరయ్యారు. వొకేషనల్ కోర్స్‌లో 1,381 మందికి గాను 1,324 మంది పరీక్షలకు హాజరుకాగా 57 మంది గైర్హాజరయ్యారు. మొత్తం 2,365 మందికి గాను 2,182 మంది హాజరై 83 మంది గైర్హాజరయ్యారు. అలాగే మధ్యాహ్నం సెషన్‌లో జనరల్ కోర్స్‌లో 703 మందికి గాను 685 మంది హాజరై 17 మంది గైర్హాజరయ్యారు. వొకేషనల్ కోర్స్‌లో 1,362 మందికి గాను 1,296 మంది హాజరై 66 మంది గైర్హాజరయ్యారు. మొత్తం 2,065 మందికి గాను 1,982 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 83 మంది గైహాజరయ్యారని తెలిపారు.

ప్రాక్టికల్ పరీక్షల ప్రారంభ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు జిల్లాలోని మణుగూరు, ఎడులబయ్యారం, భద్రాచలం ప్రాంతాలలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్న కళాశాలలను సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. ల్యాబ్ సదుపాయాలు, హాజరు నమోదు విధానం, ప్రశ్నపత్రాల గోప్యత, తదితర అంశాలను ఆయన సమగ్రంగా పరిశీలించి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యామండలి మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేస్తూ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కళాశాల యాజమాన్యాలకు, పరీక్షా సిబ్బందికి సూచనలు చేశారు. మిగిలిన రోజుల్లో కూడా ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలను ఇదే విధంగా శాంతియుతంగా, సమర్థవంతంగా నిర్వహిస్తామని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు.



## చెయ్యి గుర్తుకు ఓటు వేసి అభివృద్ధిని స్వాగతించాలి

### 9వ వార్డు నర్సాపూర్ మున్సిపాలిటీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీధర్ గుప్తా

నర్సాపూర్, వాయిస్ టుడే : నర్సాపూర్ మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీధర్ గుప్తా సోమవారం నాడు కాలనీవాసులతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా నర్సాపూర్ మున్సిపాలిటీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీధర్ గుప్తా మాట్లాడుతూ కాంగ్రెస్కు ఓటు వేసి అభివృద్ధిని స్వాగతించాలని ఆయన 9వ వార్డు ప్రజలను కోరారుచెయ్యిగుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి తొమ్మిదో వార్డు అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని శ్రీధర్ గుప్తా తెలిపారు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి సహకారంతో 9వ వార్డులో అభివృద్ధి పథంలో నడిపిస్తానని శ్రీధర్ గుప్తా తెలిపారు ఈ కార్యక్రమంలో తొమ్మిదో వార్డు ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాయికల్ పురపాలక బరిలో “జనసేన”

రాయికల్( వాయిస్ టుడే) : రాయికల్ పట్టణంలోని పురపాలక సంఘంలో ఆరు వార్డుల్లో కౌన్సిలర్ స్థానాలకు జనసేన పార్టీ పోటీకి సిద్ధమైందని, పవన్ కల్యాణ్ సిద్ధాంతాలకు అనుగుణంగా అభ్యర్థులను ఎంపిక చెయ్యడం జరిగింది అని జన సేన పార్టీ జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ బెక్కం జనార్ధన్ తెలిపారు ఇట్టి సందర్భంగా ఎన్నికలలో పోటీలో మూడో వార్డు నుండి చౌహాన్ శ్రీనివాస్,ఐదో వార్డు నుండి కాశావేణి హేమలత, ఎనిమిదో వార్డు నుండి మ్యాకల జనార్ధన్,11వ వార్డు నుండి పాలెపు బాలరాజు,12వ వార్డు నుండి ఆడెపు అర్జున్ లు జనసేన తరఫున పోటీ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు అనంతరం అభ్యర్థులకు .జనసేన పార్టీ జిల్లా ఇంచార్జ్ బి--ఫారమ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయికల్ జగిత్యాల కోఆర్డినేటర్ బొల్లి రాము,గట్ల శ్రీకర్, మొగి లోజి విజయ, రాయికల్ ఇంచార్జ్ బత్తినిబాబు,జైపాల్ రెడ్డి,తోకలశ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## “మనం” జనంలో ఉండాలి..!

**- డాక్టర్ సిద్ధేశ్వరానంద గిరి మహారాజ్**

**- నూతన క్యాలెండర్ ఘన ఆవిష్కరణ**

ఝరాసంగం ఫిబ్రవరి02 (వాయిస్ టుడే): ప్రజలకు--ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ, ప్రజల విశ్వాసాన్ని చూరగొంటున్న మనం దినపత్రిక ప్రజా సంక్షేమం కోరుతూ మరిన్ని విజయాలు సాధించాలని సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి మహామండలేశ్వరులు డాక్టర్ సిద్ధేశ్వరానంద గిరి మహారాజ్ ఆకాంక్షించారు. సోమవారం ఆశ్రమ ఆవరణంలో స్థానిక ఝరాసంగం ఇన్‌చార్జ్ అన్వర్‌తో కలిసి “ మనం” తెలుగు దినపత్రిక యాజమాన్యం రూపొందించిన 2026 నూతన క్యాలెండర్‌ను వైదిక పాఠశాల విద్యార్థులు మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల మధ్య ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిద్దేశ్వరానందగిరి మాట్లాడుతూ... సత్యం, ధర్మం, న్యాయం అనే మూలసూత్రాలతో ప్రజల మధ్య నిలిచే పత్రికగా “ మనం”తెలుగుదినపత్రిక ముందుకు సాగుతుండటం అభినందనీయమని అన్నారు. సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడంలో, విలువల పరిరక్షణలో మీడియా కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, పూజ శ్రీ నందిని శ్రీగిరి మాత, అనిత, గణపతి, నాయకులు సిహెచ్ దత్తు, వేద పాఠశాల విద్యార్థులు భక్తులు పాల్గొన్నారు.

## నన్ను ఆశీర్వదించి గెలిపించండి అభివృద్ధి బిజెపి పార్టీకే సాధ్యం



### 13వ వార్డు బిజెపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బుచ్చేసి యాదవ్

నర్సాపూర్ (వాయిస్ టుడే) : నన్ను ఆశీర్వదించి గెలిపించాలని 13వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి బుచ్చేష్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా 13వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బుచ్చిష్ యాదవ్ మాట్లాడుతూ మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఎమ్మెల్సీ అంజిరెడ్డి సహాయ సహకారాలతో 13వ వార్డు అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు 11 వ తారీకు జరగనున్న ఎన్నికల్లో బిజెపి పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని 13వ వార్డు ప్రజలకు ఆయన సూచించారు

## స్వర్ణకారులకు టికెట్లు ఇవ్వాలని లేనిపక్షంలో స్వర్ణకారులు మున్సిపల్ జరువు ఎన్నికల్లో 26వార్డ్ మా సత్తా చూపిస్తాం



మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి.ఫిబ్రవరి 2: జగిత్యాల జిల్లా మెట్పల్లి పట్టణంలోని స్వర్ణకార సంఘ భవనంలో స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షులు వంగల మహేష్ పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో స్వర్ణకారులకు 26 వార్డులలో జరుగు కౌన్సిలర్ ఎన్నికల్లో కౌన్సిలర్ అభ్యర్థులుగా స్వర్ణకారులకు సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే వార్డులలో వివిధ పార్టీలకు కౌన్సిలర్ గా అభ్యర్థిగా అన్ని పార్టీలకు స్వర్ణకారులు కొందరు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. పార్టీలతో సీనియర్ నాయకులుగా ఉంటున్న వారికి తగిన స్థానం కల్పించి అలాగే పట్టణంలో స్వర్ణకారుల జనాభా దృష్టిలో పెట్టుకొని వారి మద్దతు కోసమైనా స్వర్ణకారులకు టికెట్లు ఇవ్వాలని లేనిపక్షంలో స్వర్ణకారులు మున్సిపల్ జరువు ఎన్నికల్లో వివిధ పార్టీలో స్వర్ణకారులకు స్థానం కల్పించిన వారికి ఓటు ద్వారా తగిన గుణపాఠం చెబుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తొగిడి విద్యాసాగర్ ఉపాధ్యక్షులు శ్రీపాద సతీష్, కోశాధికారి మల్యాల రాజశేఖర్, కలికోట లక్ష్మణ్,తునికి భూమయ్య,తునికి కిషన్,తొగిడి రమేష్,బెజ్జరం నాగరాజు తదితరులు పాల్గొన్నారు..

## పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేకూరుతుందనే భరోసా కల్పించాలి

### పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 2: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ను సోమవారం ఆకస్మికంగా సందర్శించడం జరిగింది.ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.5ఎస్ అమలులో భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డులను ఒక క్రమ పద్దతిలో అమర్చుకోవాలని అన్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి,పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.వర్టికల్స్ వారీగా పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే అధికారులు,సిబ్బంది పనితీరును పరిశీలించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రమాద నివారణా చర్యలు చేపట్టాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.అనంతరం అక్కడ విధులలో ఉన్న సిబ్బంది సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సీఐ సతీష్,ఎస్సై శ్రీనివాస్,టీజీఎస్పీ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ అంకెల గారడీ మాత్రమే

### వైద్య,విద్య రంగాలకు కేటాయింపులు ఏవి

### బిఎస్పీ నిర్మల్ జిల్లా అద్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 2: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ విద్యా,వైద్య రంగాన్ని నిర్వీర్యం చేసేలా ఉందని బిఎస్పీ నిర్మల్ జిల్లా అద్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై అడ్వకేట్ జగన్ మోహన్ మాట్లాడుతూ..రుపాయలు 53,47,315 కోట్లుతో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో విద్యారంగానికి 10 శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా కేవలం 5,34,000 కోట్లను కేటాయించాల్సి ఉండగా రూపాయలు 1,39,289 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకున్నారని అన్నారు. మరియు వైద్య రంగానికి 2.1 శాతం నిధులు మాత్రమే కేటాయించారని విమర్శించారు,ఏడాదికి 2 కోట్లు ఉద్యోగాలు ఇస్తానన్న హామీల ఏక్కడ కూడా ప్రస్తవించలేదని అన్నారు,బిజెపికి 8 మంది ఎంపీలు ఉన్నప్పటికీ కూడా రాష్ట్రానికి నిధులు కేటాయింపులు విఫలమయ్యారని విమర్శించారు,పునర్విభజన చట్టంలో పొందుపరిచిన హామీల ప్రస్తావన కనీసం లేదని, తెలంగాణ ప్రాంతానికి తీవ్రమైన అన్యాయం చేసిన బడ్జెట్ అని అన్నారు,ఇది అంకెల గారడిల ఉన్నదని ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని బిఎస్పీ నిర్మల్ జిల్లా అద్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్ అన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 2: తనూర్ మండలం లోని ఉమ్రి కే సర్పంచ్ అమ్మ గారు స్వర్గస్తులన, సందర్భంగా వారి కుటుంబానికి పరామర్శించరు.మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్, ఆయనతోపాటు తనూర్ మండలం అధ్యక్షులు హెచ్,పుండ్లిక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ చంద్రే, మాజీ ఎంపీపీ,రామచందర్ రెడ్డి గోవింద్ పటేల్ సదాశివ పటేల్, మాజీ సర్పంచ్ మధు పటేల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బడ్జెట్లో దివ్యాంగులకు మొండి చేయి

### స్పందన దివ్యాంగుల రాష్ట్ర నాయకుడు సురేందర్



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 2 : కేంద్ర బడ్జెట్లో దివ్యాంగులను తీవ్రంగా నిరాశ పరిచిందని స్పందన దివ్యాంగుల సంఘం రాష్ట్ర నాయకుడు సురేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు ధరలు ఆకాశమంటుతున్న కేంద్రం ఇచ్చే పింఛన్ కేవలం 3000 రూపాయలు ఉండడం సిగ్గుచేటు అన్నారు దివ్యాంగుల పట్ల కేంద్రం వివక్ష చూపుతోందని తక్షణమే తన వాటా పెన్షన్ను 5000 పెంచాలని డిమాండ్ చేశారు నిర్మల్ లో జరిగిన నిరసనలో ఆయన మాట్లాడుతూ కేంద్రం తీరును తప్పు పట్టారు ఈ కార్యక్రమంలో దివ్యాంగులు పాల్గొన్నారు

## న్యూ లక్ష్మీపురంలో గ్రంథాలయ ఏర్పాటుకు ఎంపీ వద్దిరాజుకు సర్పంచ్ వినతి



ముదిగొండ ఫిబ్రవరి 02 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామ సర్పంచ్ సలీమా ఖాసీం సోమవారం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రకి వినతిపత్రం అందజేశారు. సోమవారం ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ఆయనను కలిసి గ్రామ సమస్యలు మరియు విద్యావసరాలపై చర్చించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలోని విద్యార్థులు, నిరుద్యోగ యువత ఉన్నత చదువులకు మరియు పోటీ పరీక్షలకు సిద్ధమవ్వడానికి గ్రంథాలయం లేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. గ్రామంలో లైబ్రరీ అందుబాటులోకి వస్తే చుట్టుపక్కల ప్రాంతాల విద్యార్థులకు కూడా ఎంతో మేలు జరుగుతుందని ఎంపీకి విన్నవించారు. ఎంపీ నిధుల ద్వారా గ్రంథాలయ భవన నిర్మాణానికి, అవసరమైన పుస్తకాల సేకరణకు సహకరించాలని ఆమె కోరారు. దీనిపై ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సానుకూలంగా స్పందించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని, న్యూ లక్ష్మీపురం గ్రామానికి గ్రంథాలయం మంజూరు చేసే విషయంపై తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

## 14వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మాన్కాల ప్రశాంత సావర్కర్



జిల్లా మెట్టుపల్లి పట్టణంలోని 14వ వార్డులోని బంటు పేట,శివాజీనగర్,బోయవాడ పురవీధులలో మహిళ మాతలతో మరియు ముస్లిం సోదరీమణులతో ప్రచారం ప్రారంభించిన 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాన్కాల ప్రశాంత సవర్కర్ చేతి గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించగలరని కోరుతూ ఈరోజు ప్రచారాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ....14వ వార్డ్ అభ్యర్థిగా నన్ను గెలిపించాలని ప్రజలను కోరారు. మన వార్డులో రోడ్లు డ్రైనేజీలు సరిగ్గా లేని కారణంగా నన్ను గెలిపించి అభివృద్ధి లో ముందుంటామని అన్నారు. మన వార్డులో ఇంకేమైనా పనులు ఉంటే అవి కూడా రానున్న రోజుల్లో ముందుండి చేయిస్తానని అన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
మంగళవారం 3 ఫిబ్రవరి 2026



## రైల్వే ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనకు ఐక్య పోరాటం

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : అఖిల భారత రైల్వే మెన్ ఫెడరేషన్ ( ఏఐఆర్ఎఫ్) పిలుపుమేరకు రైల్వే ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ సికింద్రాబాద్ డివిజన్ మజ్దూర్ యూనియన్ డివిజనల్ ప్రెసిడెంట్ ఢ బీడీసీఆర్ బ్రాంచ్ సెక్రటరీ ఎస్కె ఖాజా బాబా ఆధ్వర్యంలో రైల్వే కార్యాలయాల ముందు సోమవారం నాడు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖాజా బాబా మాట్లాడుతూ, రైల్వే ఉద్యోగులు దేశ రవాణా వ్యవస్థకు వెన్నెముకలాంటివారని, వారి భద్రత, సంక్షేమం, న్యాయమైన వేతనాలు దేశ అభివృద్ధికి ఎంతో అవసరమని తెలిపారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రదర్శనలో 8వ వేతన సంఘాన్ని జనవరి 2026 నుండి ఉద్యోగులు, పింఛన్‌దారులకు అమలు చేయాలని, సేఫ్టీ కేటగిరీలో పనిచేస్తున్న సిబ్బందికి రిస్క్ ఢ హార్డ్‌షిప్ అలవెన్సులు ఇవ్వాలని, ట్రాక్ మెయింటైనర్లకు మెరుగైన గ్రేడ్ పే అమలు చేయాలని అన్నారు. అలాగే ఖాళీల భర్తీ, కేడర్ రీస్ట్రక్చరింగ్, మహిళా ఉద్యోగులకు సముచిత అవకాశాలు కల్పించాలనే అంశాలను ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం బ్రాంచ్ ట్రెజరర్ కోలా వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ శంకర్, యూత్ కన్వీనర్ బస్వరి పుల్లయ్య, పవన్, ఉదయ్, రామ్మోహన్ ప్రసాద్, వెంకటేష్ నాయక్, భావన తదితరులు పాల్గొన్నారు.



## నందికొండ మున్సిపాలిటీ ఎన్నికల బరిలో 79 మంది అభ్యర్థులు

**మొత్తం 95 నామినేషన్లు దాఖలు**

**ప్రధాన పార్టీల మధ్య హోరాహోరీ పోటీ**




నాగార్జునసాగర్ (వాయిస్ టుడే ప్రతినిధి): నందికొండ మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ల పర్వంశుక్రవారంతో ముగిసింది మున్సిపాలిటీలోని 12 వార్డులకు గానూ మొత్తం 95 నామినేషన్లు దాఖలైనట్లు నందికొండ మున్సిపాలిటీ కమిషనర్ అశోక్ రెడ్డి వెల్లడించారు శనివారం నామినేషన్ల పరిశీలన అనంతరం వివిధ కారణాల వల్ల కొన్ని పత్రాలు పక్కకు వెళ్లగా,తుది జాబితా బరిలో 79 మంది అభ్యర్థులు నిలిచారు,ఈ ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీల మధ్య గట్టి పోటీ నెలకొంది పార్టీల వారీగా చూస్తే బీఆర్ఎస్ నుండి అత్యధికంగా 28 నామినేషన్లు,కాంగ్రెస్ నుండి 25 నామినేషన్లు దాఖలయ్యాయి. అదేవిధంగా బీజేపీ నుండి 12,ఇండిపెండెంట్లుగా 9 మంది పోటీ పడుతున్నారు,వీటితో పాటు సీపీఎం,ఆమ్ ఆద్మీ పార్టీ మరియు ఇతర పార్టీల అభ్యర్థులు కూడా రంగంలో ఉన్నారు అభ్యర్థులందరూ తమ ప్రచార పర్వానికి సిద్ధమవుతున్నారు,నామినేషన్ల ఉపసంహరణ గడువు తర్వాతే ఏ వార్డులో ఎవరెవరు నేరుగా తలపడనున్నారనేది స్పష్టం కానుంది ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ ఎన్నికలు జరగాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు

## రాయికల్‌లో సిండికేట్ పాలిటిక్స్ ?

**- ఏ పార్టీ లో ఉన్న పరస్పరం సహాకరించుకుందాం గేలుద్దాం?**

రాయికల్(వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలో పురపాలక సంఘం ఎన్నికలు ఒకింత ఆశ్చర్యంగా కొంచెం విభిన్నంగా జరుగుతున్నాయి, కాంగ్రెస్ పార్టీలో బీ ఫామ్ లు ఎవరికి వస్తాయి అనేది క్లారిటీ లేకపోవడం, ఒకవైపు ఇప్పటి వరకు చైర్మన్ అభ్యర్థి ఎవ్వరో ప్రకటించ పోవడంతో,పాటు భారతీయ జనతా పార్టీ నుండి ఆశించినంత పోటీ కనబడకపోవడం మరో వైపు టిఆర్ఎస్ నుండి ఓ వ్యాపారవేత్త పోటీలోకి దిగడంతో కార్యకర్తల్లో ఒకింత ఉత్సాహం వచ్చిందని చెప్పవచ్చు, కాగ అత్యధిక ఓటింగ్ ఉన్న ఓ సామాజిక వర్గం నుండి అన్ని రాజకీయ పార్టీలలో బలమైన క్యాడర్ మరియు అత్యధిక అభ్యర్థులుగా ఉండడమే సిండికేట్ రాజకీయానికి రాజమార్గం అయింది,ఎవరు గెలిచినా ఎవరు ఓడినా ఐక్యత తో ఉండాలి అనేది పరస్పరం సహాకరించుకుందాం అనే లోపాయికారి ఒప్పందం కుదిరినట్లు ఊర్లో అనేక ఆధార రహిత ఊహాగానాలు వెలువడుతున్నాయి. ఇప్పటికే దాదాపు 100కు పైగా నామినేషన్లు దాఖలు కాగ కొందరు అభ్యర్థుల ను బుజ్జగించి అనేక హామీలు ఇస్తు నామినేషన్ లను విరమింప చేసే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి, కాగ ఇప్పటి వరకు ఏ రాజకీయ పార్టీ చైర్మన్ అభ్యర్థిని ప్రకటించకపోవడం పట్ల సిండికేట్ రాజకీయ అంశం ఉందనేది వాదన బలంగానే వినిపిస్తున్నది అవాస్తవం ఎంతో? వాస్తవం ఎంతో ? అనేది రాయికల్ పట్టణ రాజకీయంలో రానున్న కాలమే నిర్ణయిస్తుంది.

# జ్వరాల కేసుల విషయంలో వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 2: చర్ల సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నమోదవుతున్న జ్వర కేసుల నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డీఎంహెచ్వో) సంబంధిత సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జ్వర కేసుల నియంత్రణపై పలు కీలక సూచనలు జారీ చేశారు. నమోదైన ప్రతి జ్వర కేసును ప్రతిరోజూ సర్వే చేసి పర్యవేక్షించాలని ఆదేశించారు. ఐఆర్ఎస్ స్ప్రేయింగ్ మలాథియన్ టెక్నికల్ ఫాగింగ్‌ను నాలుగు వారాల పాటు నిర్దిష్ట వ్యవధుల్లో నిర్వహించాలని సూచించారు. రోజువారీ జ్వర సర్వేలను సమగ్రంగా పర్యవేక్షించే బాధ్యత సూపర్వైజింగ్ అధికారికి (ఎస్ యు ఓ) ఉంటుందని, స్ప్రేయింగ్ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావాలని తెలిపారు. ప్రతి గ్రామం ఇంటింటికీ చేరుకునేలా హెల్త్ క్యాంపులు నిర్వహించాలని ఆదేశించారు. ఏ గ్రామంలోనైనా ఒక్క జ్వర కేసు గుర్తించినా, ఆ గ్రామంలో మరిన్ని కేసులు రాకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ప్రతి శుక్రవారం "డ్రై డే" కార్యక్రమాలను ఆశా



కార్యకర్తలు తప్పనిసరిగా నిర్వహించి, సర్వే ఫారమ్‌ను పూర్తి చేయాలని సూచించారు.

ఈ సర్వే ఫారమ్‌లో ఎన్‌సీడీ, ఈసీ, టీసీ, ఏఎన్‌సీ, పీఎన్‌సీ, ఎస్ఏఎం, ఎమ్ఏఎం, బాలల టీకాలు, విటమిన్-- ఏ పంపిణీ, కుటుంబ నియంత్రణ ప్రోత్సాహం తదితర ఆరోగ్య కార్యక్రమాల వివరాలు నమోదు చేయాలని తెలిపారు. అనంతరం డీఎంహెచ్ఓ సి హెచ్ సిచర్లను సందర్శించి వార్డులు, ఆపరేషన్ థియేటర్ ప్రసూతి వార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై అభిప్రాయాలు సేకరించారు.

జ్వర కేసులపై సమీక్ష నిర్వహించి, అందిస్తున్న చికిత్స విధానాలపై సిహెచ్ సి వైద్యులతో చర్చించారు. మలేరియా మందుల లభ్యతను పరిశీలించగా తగినంత నిల్వ అవసరమని గుర్తించారు. విషప్రయోగం పాము కాటు కేసుల నిర్వహణపై విచారించి, సంబంధిత అత్యవసర మందుల లభ్యతను వైద్యులతో నిర్ధారించుకున్నారు. తగినంత మలేరియా మందుల నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని దీనికి సంబంధించి తెలంగాణ రాష్ట్ర మలేరియా అదనపు డైరెక్టర్ కి లేఖ రాయాలని ప్రోగ్రాం ఆఫీసర్ (మలేరియా)కు ఆదేశించారు. అలాగే డీఎంహెచ్ఓ, పిహెచ్‌సీ జూలూరుపాడు మరియు సుజాతనగర్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్పర్శ్ లెప్రసీ అవగాహన కార్యక్రమాల భాగంగా సుజాతనగర్ పాఠశాలలో విద్యార్థులకు కుష్ఠ వ్యాధిపై అవగాహన కల్పించి, అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. శ్రీధర్, ప్రోగ్రాం ఆఫీసర్ (మలేరియా) డా. స్పందన , పిహెచ్‌సీ వైద్యాధికారులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



## 16వవార్డు మున్సిపల్ బరిలో వైద్యం కిరణ్

**ప్రచారంలో దూసుకుపోతున్న వైద్యం కిరణ్**

**16వార్డు ప్రజలు ఆశీర్వదించి**

**అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థన**

హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 3 : రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల వాతావరణం రోజుకు వేడెక్కుతున్న తరుణంలో మున్సిపల్ ఎన్నికలలో తీవ్ర పోటీ నెలకొంది.ఈసారి హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలోని 16వ వార్డులో వైద్యం కిరణ్ పోటీ చేస్తున్నారు.మున్సిపల్ రాజకీయాల్లో వైద్యం కిరణ్ తనదైన శైలిలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. రాజకీయాల్లో వార్డు ప్రజల్లో వైద్యం కిరణ్ కు మంచి పేరు ఆదరణ ఉండటముతో గెలుపు ఖాయమని ప్రజలు తెలిపారు.చాలా సంవత్సరాల నుండి కాంగ్రెస్ లో పట్టణ సమస్యలపై అనుభవం ఉండటం. సమస్యలపై అవగాహన ఉందని వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందిస్తారని నమ్మకం ప్రజల్లో విశ్వాసం ఏర్పడింది.వైద్యం కిరణ్ కి అన్ని వర్గాల ప్రజలతో అందరితో సత్సంబంధాలు కలిగి ఉన్నారు.వార్డులో తిరుగుతూ ప్రజల మద్దతు కల్పించాలని కోరుతున్నారు త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందేందుకు ప్రజల సహకారం కావాలని ప్రణాళిక వైపుగా సాగుతున్నారు.వారి పయనం విజయపతంలోకి రావాలని కౌన్సిలర్ గా విజయదుందుభి మోగించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.వార్డులో ప్రధాన సమస్యలు రేషన్ షాప్ వార్డుకు దూరంగా ఉందని వార్డులో ఏర్పాటు చేస్తానని,ప్రధాన రహదారిలోని దుకాణాలలో వరద నీరు రాకుండా చర్యలు, డ్రానేజీలు, సీసీ రోడ్లు ఏర్పాటు చేస్తామన్నారు.వైద్యం కిరణ్ ని కౌన్సిలర్ గా గెలిపిస్తే ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తామని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తామని వార్డు సమస్యలను ప్రభుత్వం దృష్టికి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తామని హామీ ఇస్తామని అభిప్రాయం వ్యక్తం చేశారు. వార్డ్ ప్రజలకు మంచి చేయాలని తపనతో ముందుకు నిస్వార్థంగా ప్రజలకు పాలన అందించుటకు ముందుకు వస్తున్నామని మేము వేయబోయే అడుగులకు దారి మీ ఓటు అనిమమ్మల్ని ఆశీర్వదించి అధిక మెజారిటీతో గెలిపించుకోగలరని వార్డు ప్రజలను కోరుతున్నారు.

## బీఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు



ఝరాసంగం ఫిబ్రవరి02 : జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డు నెం. 02 (భరత్‌నగర్), పస్తాపూర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో చేరారు. ఇంద్రారెడ్డి. ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 40 మంది నాయకులు జహీరాబాద్ శాసనసభ్యులు శ్రీ మాణిక్‌రావు, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్రీ మల్కాపురం శివకుమార్ , ఎన్నికల పరిశీలకులు పి. దేవిశ్రీ ప్రసాద్. సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులకు బీఆర్ఎస్ నేతలు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం పట్ల ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు చేరికలైన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేతకి ఆలయ మాజీ చైర్మన్ నర్సింహా గౌడ్, పస్తాపూర్ పురుషోత్తం రెడ్డి, రాజా రమేష్, చంద్రశేఖర్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## మున్సిపల్ ఎన్నికల బరిలో కామిరెడ్డి క్రాంతి

**16వ వార్డు అభ్యర్థిగా జోరుగాప్రచారం**

**ప్రజలు ఆశీర్వదించి కౌన్సిలర్ గా గెలిపించాలని అభ్యర్థన**

హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 3 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 16వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కామిరెడ్డి క్రాంతి పోటీచేస్తున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి క్రాంతి మాట్లాడుతూ 16 గతంలో తన తండ్రి రమేష్ రెడ్డి గతంలో కౌన్సిలర్ గా పని చేశారని వార్డును ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు. వార్డు సమస్యలపై తనకు పూర్తిగా అవగాహన ఉందని ప్రధాన సమస్య ప్రజల రహదారిలో వరద నీరు రాకుండా చర్యలు తీసుకోవడంతొ పాటు వార్డులో సీసీ రోడ్లు, మురికి కాలువలు ఏర్పాటు చేస్తామన్నారు. బిఆర్ఎస్ హయాంలోనే హుస్నాబాద్ పట్టణం అభివృద్ధి జరిగిందని కాంగ్రెస్ పాలన రెండేళ్ల కాలంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదు ఆరోపించారు. సోమవారం రోజున 16వ ఇంటింటికి తిరుగుతూ టిఆర్ఎస్ పార్టీ తరపున వార్డు అభ్యర్థిగా గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.వార్డులో ప్రధాన సమస్యలు రోడ్లపై వరద నీరు రావడం దుకాణములలో వరద నీరు రాకుండా ఇబ్బందులు తొలిగిస్తామన్నారు.వచ్చే ఎన్నికల్లో మళ్ళీ బిఆర్ఎస్అధికారంలోకి వస్తుందన్నారు. 16వ వార్డు ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.

## 14వవార్డు మున్సిపల్ బరిలో బోజు రమా రవీందర్

**ప్రచారంలో దూసుకుపోతున్న బోజు రమా రవీందర్**

**14వార్డు ప్రజలు ఆశీర్వదించి**

**అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థన...**



హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 3 : రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల వాతావరణం రోజుకు వేడెక్కుతున్న తరుణంలో మున్సిపల్ ఎన్నికలలో తీవ్ర పోటీ నెలకొంది.ఈసారి హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో బోజు రమా రవీందర్ పోటీ చేస్తున్నారు.మున్సిపల్ రాజకీయాల్లో రమా రవీందర్ తనదైన శైలిలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. రాజకీయాల్లో వార్డు ప్రజల్లో రమా రవీందర్ కు మంచి పేరు ఆదరణ ఉండటముతో గెలుపు ఖాయమని ప్రజలు తెలిపారు.చాలా సంవత్సరాల నుండి టిఆర్ఎస్ పార్టీలో ఉండి గతంలో కౌన్సిలర్గా పనిచేసిన అనుభవంపట్టణ సమస్యలపై అర్థం చేసుకోవడం వాటి పరిష్కారాలు సూచించడం. సమస్యలపై అవగాహన ఉందని వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందిస్తారని నమ్మకం ప్రజల్లో విశ్వాసం ఏర్పడింది. రమా రవీందర్‌కి అన్ని వర్గాల ప్రజలతో అందరితో సత్సంబంధాలు కలిగి ఉన్నారు.వార్డులో తిరుగుతూ ప్రజల మద్దతు కల్పించాలని కోరుతున్నారు త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందేందుకు ప్రజల సహకారం కావాలని ప్రణాళిక వైపుగా సాగుతున్నారు.వారి పయనం విజయపతంలోకి రావాలని కౌన్సిలర్ గా విజయదుందుభి మోగించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.వార్డులో ప్రధాన సమస్యలు వార్డులో ,ప్రధాన రహదారిలోని దుకాణాలలో వరద నీరు రాకుండా చర్యలు, డ్రానేజీలు, సీసీ రోడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. రమా రవీందర్ ని కౌన్సిలర్ గా గెలిపిస్తే ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తామని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తామని వార్డు సమస్యలను ప్రభుత్వం దృష్టికి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తామని హామీ ఇస్తామని అభిప్రాయం వ్యక్తం చేశారు. వార్డ్ ప్రజలకు మంచి చేయాలని తపనతో ముందుకు నిస్వార్థంగా ప్రజలకు పాలన అందించుటకు ముందుకు వస్తున్నామని మేము వేయబోయే అడుగులకు దారి మీ ఓటు అనిమమ్మల్ని ఆశీర్వదించి అధిక మెజారిటీతో గెలిపించుకోగలరని వార్డు ప్రజలను కోరుతున్నారు.